# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 13సెప్టెంబర్ 2024

Digital Edition


# వామపక్ష యోధుడి అస్తమయం


ప్రజా గొంతుక డెస్క్



ప్రముఖ రాజకీయ వేత్త సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కన్నుమూశారు. ఢిల్లీలోని ఎయిమ్స్ చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు.కాగా 72 ఏళ్ల ఏచూరి.. ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్తో ఢిల్లీ ఎయిమ్స్ చేరిన సంగతి తెలిసిందే. కొద్ది వారాలుగా ఐసీయూలో వెంటిలేటర్పై చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలోనే ఆయన ఆరోగ్య పరిస్థితి పలుమార్లు విషమించింది. నేడు ఏచూరి ఆరోగ్యం మరింత క్షీణించి ప్రాణాలు విడిచారు.1952 ఆగష్టు 12న చెన్నైలో తెలుగు కుటుంబంలోజన్మించిన ఏచూరి.. బాల్యం మొత్తం హైదరాబాద్లోగడిపారు. హైదరాబాద్లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్లోప్రాథమిక విద్యను అభ్యసించారు. తండ్రి సర్వేశ్వరసోమయాజి ఏపీఎస్ ఆర్టీసీలో ఇంజినీర్ ఉద్యోగం, తల్లికల్పకం ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేశారు. 1969 నాటితెలంగాణ ఉద్యమంతో ఢిల్లీకి చేరిన ఏచూరి.. ఢిల్లీలోనిప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్లో 12వ తరగతి పూర్తి చేశారు.ప్రఖ్యాత సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో అర్థికశాస్త్రంలో బీఏ ఆనర్స్ చేశారు. జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఎన్ఏ ఎకనామిక్స్లో గోల్డ్ మెడల్ సాధించారు. 1974లో స్టూడెంట్ ఫెడరేషన్ఆఫ్ఇండియాలో(ఎస్ఎఫ్ఐ) చేరారు. 1975 ఎమర్జెన్సీ సమయంలో అరెస్ట్ కావడంతో చదవుకు ఫుల్స్టాఫ్ పెట్టారు.

# ఎంఐఎంకు పీఏసీ పదవి ఎలా ఇచ్చారు..

ప్రజా గొంతుక డెస్క్



ఫిరాయింపులపై ఏ ఆదేశాలు వచ్చినాకాంగ్రెస్ ప్రభుత్వ స్థిరత్వానికి మంచిదేనని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తమ ప్రభుత్వాన్ని కూల్చుతామంటేనే ఈ ఫిరాయింపులు మొదలయ్యాయని తెలిపారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షానికే ఇచ్చామని చెప్పారు. అసెంబ్లీ చివరి రోజు బీఆర్ఎస్ పార్టీ సభ్యుల సంఖ్యను ప్రకటించిందని, 38 మంది అని ప్రకటించినప్పుడు ఎందుకు అభ్యంతరం చెప్పలేదని ప్రశ్నించారు.ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉంటే ఎంఐఎంకు పీఏసీ పదవి ఎలా ఇచ్చారని నిలదీశారు 2019 నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ పీఏసీ చైర్మన్గా ఎలా ఉంటారని ప్రశ్నించారు. 'బతకడానికి వచ్చినోళ్ల ఓట్లు కావాలి కానీ, వాళ్లకు సీట్లు ఇవ్వొద్దా? అని మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి మాటలపై కేసీఆర్ కుటుంబం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కౌశిక్ చేసిన వ్యాఖ్యలు సరికాదని హితవు పలికారు. పార్టీ ఫిరాయింపులపై చట్టం కఠినంగా ఉంటే మంచిదేనని, కోర్టుల తీర్పులు తమకే మేలు చేస్తాయని చెప్పారు.

# పాడికౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ సై అంటే సై



ప్రజా గొంతుక డెస్క్

తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడికౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీల ఎపిసోడ్ రాజకీయంగా ఘర్షణలకు దారి తీసింది. తీవ్ర ఉద్రిక్తతల మధ్య అరికెపూడి గాంధీని పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు.. తన ఇంటిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలంటూ కౌశిక్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ ఆఫీసు వద్ద కౌశిక్ రెడ్డి, పోలీసులకు మధ్య వాదన జరిగింది.సైబరాబాద్ సీపీ ఆఫీస్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కొండాపూర్ లోని పాడి కౌశిక్



రెడ్డి ఇంటి వద్ద చోటు చేసుకున్న ఘటనపై ఫిర్యాదు చేసేందుకు హరీష్ రావుతో కలిసి కౌశిక్ రెడ్డి.. సీపీ ఆఫీస్కు వెళ్లారు. అదే సమయంలో బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా సీపీ ఆఫీసు వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్నారు. ఈ క్రమంలో దాడులు చేసిన వారిని అరెస్ట్ చేయాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పోలీసులు, కౌశిక్ రెడ్డి మధ్య వాదనలు జరిగాయి. పాడి కౌశిరెడ్డి.. పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. అడ్డుకోబోయిన పోలీసులపైకి వేలెత్తి చూపిస్తూ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. వెంటనే కలుగుజేసుకున్న హరీశ్ రావు.. పాడి కౌశిక్ రెడ్డికి సముదాయించి పక్కకు పంపించారు. అనంతరం ఆయన పోలీసులతో మాట్లాడారు. దీంతో సీపీ ఆఫీసు వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.ఎమ్మెల్యే కౌశిక్రెడ్డిపై దాడి జరిగిందని, ఈ ఘటనను ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్రావు తెలిపారు. ఇదేం ప్రజాస్వామ్యం.. ఇదేం ప్రజాపాలన.. ఇదేం ఇందిరమ్మ రాజ్యం అని ప్రశ్నించారు."మా పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్లో చేర్చుకుని మాపైనే దాడి చేయించడం దుర్మార్గం. భారాస ఎమ్మెల్యేలపై దాడులు చేయించడం హేయమైన చర్య. కాంగ్రెస్ విద్రోహ, వికృత, అప్రజాస్వామిక వైఖరిని ఖండిస్తున్నాం. సీఎం రేవంత్రెడ్డి ప్రోద్బలంతో జరిగిన దాడి ఇది. సీఎం వెంటనే ఎమ్మెల్యే కౌశిక్రెడ్డికి క్షమాపణ చెప్పాలి. దాడిని నిలువరించడంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ విఫలమైంది. కౌశిక్రెడ్డికి పూర్తి భద్రత కల్పించాలి" అని హరీశ్రావు డిమాండ్ చేశారు.

# ఉప ఎన్నికలు రావు..

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.

ప్రజా గొంతుక డెస్క్



రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. ఒకవేళ వచ్చినా కాంగ్రెస్ ఖాతాలోనే చేరుతాయని ఆయన తేల్చిచెప్పారు. ఢిల్లీలో ఏఐసీసీ చీఫ్ ఖర్గేను మహేష్ కుమార్ కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను కలిసిసమన్వయంతో పనిచేస్తామని చెప్పుకొచ్చారు కొత్త పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. పార్టీలో అందరినీ కలుపుకుని పనిచేయాలని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సూచించారని అన్నారు. ఇదే సమయంలో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్లోకి మరిన్ని చేరికలు ఉంటాయని వ్యాఖ్యలు చేశారు.మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ చీఫ్ అయిన తర్వాత తొలిసారిగా ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో పెద్దలను కలిశారు. అనంతరం, ఆయన మాట్లాడుతూ.. మల్లికార్జున ఖర్గేను కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నాను. 60 ఏళ్ల పాటు రాజకీయాల్లో ఉన్న మహానాయకుడు ఏఐసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు. అన్ని వర్గాలను కలుపుకుని పార్టీ బలోపేతానికి పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ కార్యకర్త మొదలుకొని సీనియర్ నాయకులను కలుపుకొని వచ్చే ఎన్నికల్లో ఇప్పుడు వచ్చిన స్థానాలకంటే ఎక్కువ సాధించి మళ్ళీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయబోతున్నాం.. లోక్సభ ఎన్నికల్లో మేము ఆశించిన ఫలితాలు రాలేదు. అయినా 2019 కంటే ఐదు స్థానాలు ఎక్కువగానే సాధించాం.

# ఏలేరు మరమ్మతులపై ప్రభుత్వాలు దృష్టి పెట్టలేదు

ప్రజా గొంతుక డెస్క్



రైతులను ఏలేరు నిండా ముంచిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. వేల ఎకరాలు నీటమునిగాయని చెప్పారు. కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం కంద్రకోటలో ముంపు ప్రాంతాలను ఆమె పరిశీలించారు. ఏలేరు ఆధునికీకరణపై వైఎస్ రాజశేఖర్రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఆ తర్వాత వచ్చిన నాయకులకు లేదని విమర్శించారు.ఏలేరు మరమ్మతులపై ప్రభుత్వాలు దృష్టి పెట్టలేదు. దీంతో రైతుల దారుణంగా నష్టపోయారు. ఒక్కో రైతుకు ఇప్పటి వరకు రూ. 30వేల వరకు నష్టం వాటిల్లింది. పెట్టిన పెట్టుబడి వరదపాలైంది. డ్యాంలు కొట్టుకుపోతున్నా జగన్కు పట్టింపు లేదు. రాష్ట్రవ్యాప్తంగా 6లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. ఎకరాకు రూ. 10వేల పరిహారం ఇస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. కనీసం రూ. 25వేలు ఇవ్వాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

# సాయి ప్రతాప్ నగర్ గణనాధుడిని దర్శించుకున్న ఎస్ ఐ సతీష్ రెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి// షేక్ షాకీర్ హాలియా//



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా లోని సాయి ప్రతాప్ నగర్ లోని గణనాధుడిని దర్శించుకున్న హాలియా , సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ రెడ్డి మరియు బచ్చు మహాలక్ష్మి శ్రీనివాస్ -దంపతులు ,శ్రీ కర్ణ స్వాతి -వెంకట్రాంరెడ్డి దంపతులు,మరియు కమిటీ సభ్యులు పుచ్చకాయల రమణారెడ్డి, మేడ వెంకట నరసింహారెడ్డి, కూన్ రెడ్డి సంజీవరెడ్డి, బాణాల వెంకటేశ్వర్లు, లక్క వెంకట్ రెడ్డి, అంబటి మల్లికార్జునరెడ్డి ,నక్కల అంజి రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు

# వలిగొండ ఎస్సైకి సన్మానం సుక్క శ్రీకాంత్ బి.ఎస్..పి. మండల అధ్యక్షులు

వలిగొండ.సెప్టెంబర్ 12. ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్ఐ. యుగంధర్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పి.. శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్ సీనియర్ నాయకులు గుండు కృష్ణ. ముప్పిడి నవీన్ చేకూరి అజయ్. ఏడవల్లి చందు. పోలెపాక విష్ణు. శ్రీకాంత్. ప్రశాంత్ .బాబు తదితరులు పాల్గొన్నారు. .

# పంచాయతీ కార్యదర్శులపై పని భారం తగ్గించాలి

ప్రజా గొంతుక/ కేసముద్రం /సెప్టెంబర్/ 12



జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్నటువంటి గ్రామ పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడిని తగ్గించాలని అదేవిధంగా పెండింగ్ బిల్లులను విడుదల చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులందరూ వృత్తినిబద్ధతతో. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. కానీ పంచాయతీరాజ్ విభాగంలో పనిచేసే పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అన్ని రకాల పౌర సేవలను అందిస్తున్న పంచాయతీ కార్యదర్శుల సంక్షేమాన్ని విస్మరించే ప్రయత్నాన్ని ప్రజాప్రభుత్వం చేయవద్దని హితవు పలికారు. అదేవిధంగా గత సంవత్సర కాలంగా మాజీ సర్పంచుల పదవీకాలం ముగిసిన నాటినుండి నేటి వరకు ఆయా గ్రామ పంచాయతీలలో పనిచేసే కార్యదర్శులు గ్రామ అభివృద్ధి కోసం వారి స్వంత ఖర్చుల నుండి నిధులను ఖర్చు చేస్తూ గ్రామంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా కృషి చేస్తున్నారనే విషయాన్ని ప్రజాప్రభుత్వం మరువవద్దని తక్షణమే పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లులను విడుదల చేసేలా తగు చర్యలు తీసుకుని పంచాయతీ కార్యదర్శుల సంక్షేమంపై దృష్టి సారించాలని ఆయన కోరారు. అదేవిధంగా జిల్లాలో కొందరు ఉన్నతాధికారుల అత్యుత్సాహం వల్ల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి అధికారుల వల్ల కొందరు పంచాయతీ కార్యదర్శులు ఆత్మహత్యాయత్నాలు చేసుకునే పరిస్థితుల కు దారి తీస్తున్నాయని జిల్లా కలెక్టర్ తక్షణమే ఇలాంటి సమస్యలపై దృష్టి సారించాలని ఆయన ప్రజా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రామకృష్ణాపూర్ బిజెపి పార్టీ కార్యాలయంలో సభ్యత నమోదు కార్యక్రమం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో బిజెపి కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు రఘునాథ్ ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు ప్రజలు ఆకర్షితులై బిజెపి పార్టీ పై మమకారంతో పార్టీ సభ్యత్వం స్వీకరించేందుకు ఆత్రుతతో ఉన్నారని ప్రతి ఒక్క కార్యకర్త సభ్యత్వ నమోదు లో ప్రత్యేక దృష్టి సాధించాలని పిలుపునిచ్చారు బిజెపి పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించినారు ఆరుముల్లా పోచం . అక్కలరమేష్ . దుర్గం అశోక్. ఎనగందుల కృష్ణమూర్తి. . బంగారు వేణుగోపాల్. డాక్టర్ సంపత్ గౌడ్. కట్ట ఈశ్వర చారి. దండు రాజేందర్. ముద్దసాని శ్రీనివాస్ .కుమ్మరి మల్లయ్య. వేముల సరస్వతి.పాకాల శ్రీలత. వైద్య ధనలక్ష్మి.ఓరుగంటి సాయి కృష్ణ. వైద్య శ్రీనివాస్. జీడి ప్రభాకర్. ఊరగొండ తిరుపతి.మోత్కూరు దేవేందర్. పాకాల ప్రభాకర్. భద్ర సతీష్. వరముని లక్ష్మణ్. దుర్గం రాజశేఖర్. జంగంపల్లి చంద్రమౌళి. దేరా అశోక్. ఈదునూరి రంజిత్. దయ్యాల నరసింగం. మామిడాల రాజయ్య. గజంగి సంతోష్. కుమ్మరి రామ్ కిషోర్. నేదురి ఐలయ్య. మాసు మహేందర్. హనుమండ్ల సత్యనారాయణ. పొడి శెట్టి నాగరాజు. ఎడ్ల రవీందర్. బోర్ల కేదారి. బద్రి శ్రీనివాస్. ఉర్సు నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# వందే భరత్ రైలుకు మంచిర్యాలలో హాల్టింగ్ ఇవ్వాలి రైల్వే జనరల్ మేనేజర్ కి వినతిపత్రం

మాజీ పార్లమెంట్ సభ్యుడు వెంకటేష్ నేత బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా ఈనెల 15 న సికింద్రాబాద్ – నాగ్ పూర్ మధ్య ప్రారంభం అయ్యే వందే భరత్ రైలుకు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో హల్టింగ్ ఇవ్వాలని కోరుతూ పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి సికింద్రాబాద్ రైల్ నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ కుమార్ జైన్ కి వినతి పత్రం అందించినారు గతంలో కూడా త్వరలో ప్రారంభం అయ్యే రైలు గురించి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని రైల్వే బోర్డు చైర్మన్ ని కూడా కలిసి మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భరత్ రైలును ఆపాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు రైల్వే శాఖ ఇటీవల విడుదల చేసిన హాల్టింగ్ జాబితాలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నుండి ఒక్క రైల్వే స్టేషన్ కూడా లేకపోవడంతో రైల్వే కు అత్యధిక ఆదాయం అందిస్తున్న మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భరత్ రైలును నిలుపాలని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ని కోరడం జరిగింది అని రఘునాథ్ తెలిపారు. వ్యాపారం నిమిత్తం అత్యధిక వ్యాపారస్తులు మంచిర్యాల నుండి నిత్యం నాగ్ పూర్ హైదరాబాద్ పయనం అవుతారని వారిని దృష్టిలో పెట్టుకుని వందే భారత్ రైలు నిలిపాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు

# అనుమానాస్పదంగా ఎవరు లాడ్జ్ లకు వచ్చిన పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలి

మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్.,



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న లాడ్జీల తో డిసిపిఏ. భాస్కర్ ఐపిఎస్., బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించి వారికీ పలు ఆదేశాలు, సూచనలు ఇవ్వడం జరిగింది ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.లాడ్జిల యందు విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.. గదులు అద్దెకు తీసుకునే ప్రతీ ఒక్కరి వివరాలకు సంబందించిన ఐడి కార్డు/ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకోవాలి.ప్రతీ ఒక్కరి ఫోన్ నెంబర్ తీసుకొని ఒక్కసారి అట్టి ఫోన్ నెంబర్ వారిదో కాదో సరిచేసుకోవాలి.కస్టమర్ల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలి. లాడ్జి రిజిస్టర్ ప్రాపర్ గా మెయింటైన్ చేయాలి. రాత్రి 10 గంటల తర్వాత అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన వారికి మాత్రమే లాడ్జిలో రూమ్ లు ఇవ్వాలి వారి యొక్క పూర్తి వివరాలను పోలీస్ స్టేషన్లో తెలియపరచాలి. అదేవిధంగా ప్రతిరోజు లాడ్జి కు వచ్చిన కస్టమర్లకు సంబంధించిన పూర్తి వివరాల షీట్ ను ప్రతిరోజు సంబంధిత పోలీస్ స్టేషన్లో అప్పగించాలి. ఎవరి మీద అయినా అనుమానం ఉంటే పోలీస్ వారికి సమాచారం అందించాలి.గదులు ఎక్కువ మందికి ఇవ్వకూడదు. ఎవరైనా మారునాయుధాలను కలిగి ఉన్నట్లు అనుమానం వచ్చిన, చూసిన గమనించిన వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలి. రూమ్స్ కోసం లాడ్జిలకు ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినప్పుడు వారి నుండి ఆధార్ కార్డు, ఐడి కార్డు,తీసుకొని వారు ఏ పని కోసం వచ్చారు,ఎక్కడికి వచ్చారు అని అన్ని విషయాలు తెలుసుకున్నాకే రూమ్ లు అద్దెకు ఇవ్వాలని తెలిపారు. ఆలా కాదని వారు ఎవరైతే మాకేంటి మాకు డబ్బులు వస్తే చాలు అనుకుని అపరిచితులకు ఎలాంటి అడ్రస్ ప్రూఫ్ లేని వ్యక్తులకి తమ ఇష్టానుసారంగా రూమ్స్ అద్దెకు ఇస్తే తరువాత లాడ్జిలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన లాడ్జిల యాజమాన్యం, నిర్వాహకుల మీద కూడా కఠిన చర్యలు తప్పవు అని తెలిపారు. పూర్తి భాద్యత లాడ్జి యజమానిదే అవుతుందని హెచ్చరించారు. యజమానులు లాడ్జిలలో పనిచేస్తున్నటువంటి మేనేజర్లు, వర్కర్ల ప్రవర్తన, వారి పనితీరుపై పర్యవేక్షణ ఉండాలి. రూమ్స్ ఇచ్చిన తరువాత అట్టి వ్యక్తులపై లాడ్జి యజమానులు ఎప్పటికప్పుడు వారిని గమనిస్తూ ఉండాలని వచ్చిన వ్యక్తులపై ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కి లేదా 100 కి కాల్ చేసి తెలుపాలని.అన్నారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న రెండు లాడ్జిలపై కేసు నమోదు చేయడం జరిగింది, వాటిని త్వరలో సీజ్ చేయడం జరుగుతుంది. లాడ్జిలలో తప్పకుండా ఫైర్ సేఫ్టీ మెజర్స్ ని పాటించాలి.మైనర్లకు, కాలేజీ విద్యార్థులకు ఎలాంటి ఆధారాలు లేకుండా వారికి రూమ్స్ ఇవ్వకూడదు. పైన తెలిపిన నిబంధనలతో కూడిన అఫిడవిట్ పై అన్ని లాడ్జిల యజమానుల సంతకం తీసుకోవడం జరిగింది. ఎవరైనా నిబంధనలు పాటించకుండా వారి నేర ప్రవృత్తి ఆలోచనలు మానకుండా అసాంఘిక,చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయడం జరుగుతుందని కేసులు నమోదు అయిన లాడ్జి లను సీజ్ చేయడం జరుగుతుంది డిసిపి హెచ్చరించారు.ఈ సమావేశం లో మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ బన్సీలాల్, ఎస్ఐ లు సురేష్, సనత్ కు, లాడ్జి ల యజమానులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం లో పాల్గొన్న బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 12:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలో ఎస్సీ కాలనీ గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకులు సేవారత్న అవార్డు గ్రహీత కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా నాయకులు బండారి గంగాధర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెస్త కిష్టయ్య బిజిఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు,బుర్ర మురళి గౌడ్, గుర్రాల బాలేష్, పిల్లి మధు, పెద్దపులి సతీష్,గొల్ల స్వామి,కమ్మరి వినయ్, దినేష్ రెడ్డి,పిల్లి సుధాకర్, గాండ్ల దాసు, బబ్బురి గోపి,గుర్రాల స్వామి, పెద్దపులి సాయి కిరణ్, పిల్లి మణికంఠ, బబ్బురి శివ,జై భీమ్ టీంమ్ దాసరి కృష్ణ, ముంద్రాతి బాబు,దాసరి వీరేష్, జోగు ఏసు ,దాసరి కుమార్, ముంద్రాతి భాస్కర్, దాసరి లింగం, మోనగారి బన్ను అశోక్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.అలాగే ఆ యొక్క గణేష్ ని ఆశీస్సులు మన గ్రామంలో పాడిపంటలు ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అందరూ శాంతియుతంగా ఉండాలని ఆ యొక్క గణనాథుని గ్రామ యువ నాయకులు కోరుకోవడం జరిగింది.

# రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై స్పందించిన ఈటల రాజేందర్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఆనాడు ప్రపంచంలో భారత్ దేశం అంటే థర్డ్ ఓల్డ్ కంట్రీ, పేద దేశం, ఎదుగుతున్న దేశం. 10 సంవత్సరాల కాలంలో భారతదేశం థర్డ్ ఓల్డ్ కంట్రీ కాదని ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి ఎదిగిన దేశంగా అభివృద్ధి చెందింది, మోడీ నాయకత్వంలో.భారత పౌరులు లండన్, అమెరికా, దుబాయి, ఎక్కడ ఉన్నా గల్లా ఎగరేసి నేను భారతీయుడినీ అని చెప్పే స్థాయికి ఎదిగారు. ప్రపంచవ్యాప్తంగా భారత జాతి ఆత్మ గౌరవాన్ని, ఔన్నత్యాన్ని పెంచే ప్రయత్నం నరేంద్ర మోడీ చేస్తే భారతజాతి ఆత్మగౌరాన్ని కించపరిచే ప్రయత్నం చేస్తున్న వ్యక్తి రాహుల్ గాంధీ. తెలంగాణలో కాంగ్రెస్ గెలిస్తేనేమో ఎలక్షన్ కమిషన్ బాగా పనిచేసినట్లు, ప్రజాస్వామ్యం గెలిచినట్లు అంటున్నారు కానీ తన పార్టీ ఓడిపోతే, అధికారంలోకి రాకపోతే ఈవీఎం లను నిందిస్తున్నారు, ఎలక్షన్ కమిషన్ ను నిందిస్తున్నారు, ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నిస్తున్నారు అంటే ఎంత ద్వంద వైఖరి ఉందో అర్థమవుతుంది. దేశంలో ఉన్న కోర్టు మీద, ప్రజాస్వామ్యం మీద, రాజకీయాల మీద, ఎన్నికల కమిషన్ మీద, ప్రజల మీద కూడా విశ్వంశం లేని వ్యక్తి రాహుల్ గాంధీ.

## శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ గ్రామంలో,భారతీయ జనతా పార్టీ సర్వ

# సభ్యత్వ కార్యక్రమం

ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్

మాజీ కేంద్ర మంత్రిని సన్మానించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్

ప్రజా గొంతుక /రాజేంద్ర నగర్



రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ గ్రామంలో బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ సర్వ సభ్యత్వ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజీవ్ చంద్రశేఖర్,తో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్,అనంతరం ఏస్ఎస్ఆర్ ఫార్మహౌజ్ నిర్వహించిన నియోజకవర్గం వివిధ పదాధికారుల సమావేశంలో పాల్గొని సభ్యత్వ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ జీ వారిని శాలువాతో సన్మానించిన బుక్క వేణుగోపాల్,ఈ కార్యక్రమంలో ఏమ్మెల్సీ రామచంద్ర రావు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రేమ్ రాజ్,రాజభూపాల్,సిద్ధిపేట ఇంచార్జ్ అంజన్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి,బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,మైలార్దెవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,మహేశ్వరం మండల ఎంపీపీ కుండే వెంకటేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మి నారాయణ,బిజెపి మండల అధ్యక్షులు చిట్టికెలా వెంకటయ్య, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్, మైలార్దెవుపల్లి అధ్యక్షులు ఆడికే జనార్దన్,నర్సింగ్ మున్సిపాలిటీ అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలని అంగన్వాడీ స్కూలులో చేర్పించండి

అంగన్వాడీ టీచర్ కుషనపల్లి మీనా



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారంలో గురువారం అంగన్వాడి సెంటర్ నెంబర్ త్రీ లో ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత పోషణ బి పడాయి బి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రీ స్కూల్ పిల్లలకు చిత్రపటాల ఆధారంగా కథను సులభంగా ఏ విధంగా చెప్తారో వివరించారు అంగన్వాడి కేంద్రంలో పోషకాహారం ఇచ్చే కేంద్రాలు మాత్రమే కాదని ఇక్కడ పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలు కూడా సిలబస్ ఆధారంగా చెప్పడం జరుగుతుందని తల్లులకు అవగాహన కల్పించారు ఈ అవగాహన ద్వారా పిల్లల్లో బాల్యం నుండే స్వీయ నియంత్రణ భాషాభివృద్ధి జరుగుతుందని తెలిపారు ప్రతి ఒక్క బిడ్డ తప్పనిసరిగా 3నుండి 5సంవత్సరాల పిల్లలని అంగన్వాడికి పంపించాలని తల్లులని ప్రోత్సహించారు

# మిల్లర్లు ఇవ్వాల్సిన ధాన్యం రోజుకు 40 ఏ.సి. కె లు ఇచ్చే విధంగా చూడాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ......
వనపర్తి జిల్లా : ప్రజా గొంతుక



ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు మిల్లర్లు ఇవ్వాల్సిన ధాన్యం రోజుకు 40 ఏ.సి. కె లు ఇచ్చే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు.గురువారం కలక్టర్ ఛాంబర్ లో పౌర సరఫరాల శాఖ అధికారులతో బియ్యం అప్పగింత పై సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు ఏ రైస్ మిల్లు ఎంత ధాన్యం అప్పగించింది ఇంకా ఇవ్వాల్సిన ధాన్యం ఎంత అనే దానిపై మిల్లువారిగా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికీ జిల్లా నుండి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సివిల్ సప్లై శాఖకు ఇవ్వాల్సిన ధాన్యం చాలా పెండింగ్ ఉందని అందువల్ల వచ్చే 20 రోజులు రోజుకు 40 ఏ.సి.కే ల చొప్పున బియ్యం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డి.టి. లను ఆదేశించారు. ఇందులో ఉప్పుడు బియ్యం రోజుకు 15 ఏ.సి. కె లు ఇచ్చేవిధంగా సివిల్ సప్లై అధికారి, డి.యం సివిల్ సప్లై బాధ్యతలు తీసుకోవాలని, మిగిలిన 25 ఏ.సి.కే ల మూడి బియ్యం బాధ్యతలను ముగ్గురు డి.టి లకు అప్పగించారు. బియ్యం బాగా ఇచ్చే మిల్లులకు ప్రోత్సాహకం ఇవ్వడం జరుగుతుందని, ఇవ్వని రైస్ మిల్లులు బ్లాక్ లిస్టులో ఉంచడం జరుగుతుందన్నారు. సెలవుతో సంబంధం లేకుండా ప్రతి రోజూ 40 ఏ.సి. కె ల ధాన్యం ఎఫ్.సి.ఐ కి వెళ్ళేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. షేక్ ఇర్ఫాన్, డి.టి.లు, తహసిల్దార్ మదన్ మోహన్ పాల్గొన్నారు.

# తపస్ మండల నూతన కమిటీ ఎన్నిక .

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 12:
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)



కొల్చ రాం మండల శాఖ అధ్యక్షులుగా జలా సిద్దిరాములు( కొంగోడు ప్రాథమిక పాఠశాల ), ప్రధాన కార్యదర్శిగా డి. శ్రీనివాస్ ( జడ్.పి.హెచ్.ఎస్ రంగం పేట్ ) కోశాధికారి గా పి సతీష్,మండల ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, కిషన్, శోభరణి,కార్యదర్శులు గా రాజు,వి.భవాని, సరిత లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణులు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిద్దిరాములు ,డి. శ్రీనివాస్ లు మాట్లాడుతూ తమను ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మెదక్ మండలంలో తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని,సంఘము యొక్క రాష్ట్ర, జిల్లా శాఖ ఆదేశాలను పాటిస్తూ, ఉపాధ్యాయులకు,విద్యారంగానికి అవసరమైన సేవలు అందిస్తామని తెలియజేశారు.

# గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

కౌన్సిలర్లు కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి, జహీర్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని31వ కౌన్సిలర్ లు కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి, 32వ వార్డు కౌన్సిలర్ జహీర్ అన్నారు.జిల్లా కేంద్రంలోని బ్రహ్మణ కళ్యాణ మండపం సమీపంలో 31వ వార్డు లో నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద గణపతి నవరాత్రులు మూడో వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం దాత బోగ హరీష్,సుమలత దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విఘ్నాలు తొలగించే వినాయకుడు ప్రజలందరికీ సుఖ సంతోషాలతో పాటు అనుకున్న లక్ష్యాలను చేరుకునేలా కరుణించాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో వరకాల ఓంకార్, పవన్ చారి, చంద్రశేఖర్, బ్రహ్మాండ్లపల్లి సంతోష్, సూర్య ప్రకాష్, బిక్షం నాయక్, వెంకట్రావు, అహ్మద్ పాషా, వెంకన్న, విష్ణు, అదిల్, భార్గవ్, శ్రీనివాస్, నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబనికి ఆర్థిక సహాయం అందించిన వెంకటరామిరెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 12:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతన్ పల్లి గ్రామానికి చాకలి బాలేష్ భార్య రేణుక గత కొన్ని రోజులు నుండి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రోజున మరణించడం జరిగింది. గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న విషయని శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి అక్షరాల 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆకుల నరేష్,టి. రవీందర్ రెడ్డి, చాకలి శ్రీనివాస్,ఉప్పరి వెంకటేష్, వీరబోయిన బిక్షపతి, గొల్ల యాదగిరి, చాకలి రవి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇంటిగ్రేటెడ్ భవన సముదాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

వనపర్తి జిల్లా : ప్రజా గొంతుక



వనపర్తి పాత మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ భవన సముదాయాన్ని గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సందర్శించి పరిశీలించారు కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ భవన సముదాయం నిరుపయోగంగా ఉందని ఉపయోగంలోకి తీసుకురావాలని మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ను ఆయన ఆదేశించారు విద్యాలయాలకు సంబంధించి సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతూ లక్షల రూపాయల అద్దె చెల్లిస్తున్నామని అలాంటి అవకాశాన్ని కూడా మార్కెట్ యార్డ్ సద్వినియోగపర్చుకొనె సూచించారు వీలైనంత త్వరగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను టౌన్ హాల్ను వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కౌన్సిలర్లు నక్క రాములు శరవంద మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు సురేష్ లతీఫ్, నాయకులు సత్యశీల రెడ్డి శ్రీహరి రాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ బూడిద లక్ష్మమ్మ మూడో వర్ధంతి

దేవలమ్మ నాగవరం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



మెగా ఉచిత వైద్య శిబిరం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామానికి చెందిన కీర్తిశేషులు మాజీ సర్పంచ్ బూడిద లక్ష్మమ్మ మూడో వర్ధంతి సందర్భంగా వారి కుమారులు బూడిద యుగంధర్ రెడ్డి దేవేందర్ రెడ్డి డాక్టర్ నరేందర్ రెడ్డి తమ సొంత గ్రామమైన దేవలమ్మ నాగారంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్ మరియు ఎల్బీనగర్ బ్రాంచ్ మరియు ఎం ఎం క్యాన్సర్ హాస్పిటల్ కి చెందిన అందోగన్ డాక్టర్ పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో ఉన్న వృద్ధులకు కార్పొరేట్ స్థాయి వైద్య పరీక్షలు మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు.వారి కుమారులు మాట్లాడుతూ తమ సొంత గ్రామమైన పేద వృద్ధులకు అవసరమైన మోకాళ్ల పరీక్షలు మరియు నోటికి సంబంధించిన క్యాన్సర్ పరీక్షలు మరియు మహిళలకు అవసరమైన గర్భసంచి పరీక్షలు వివిధ రకాలైన స్కానింగ్లు ఉచితంగా చేశారు ఎంఎన్జే క్యాన్సర్ హాస్పిటల్ చెందిన మొబైల్ బస్సు లో స్కానింగ్ టెస్ట్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేందర్ రెడ్డి డాక్టర్ స్వామి డాక్టర్ అనిల్ కుమార్ డాక్టర్ బి శశిధర్ రెడ్డి డాక్టర్ విజయరావు డాక్టర్ ఐలయ్య మహాదేవ్ డాక్టర్ టీవీ శ్రీని డాక్టర్ రవీందర్ గ్రామ సర్పంచ్ కళ్లెం శ్రీనివాసరెడ్డి గ్రామ పెద్దలు శ్రీనివాసరెడ్డి బాలరాజ్ మాజీ సర్పంచ్ మహేందర్ మాజీ ఉపసర్పంచ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 30 కోట్ల రుణమాఫీ చేసినందుకు హర్షం వ్యక్తం చేసిన చేనేత కార్మికులు

సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




తెలంగాణ రాష్ట్రంలోని చేనేత కార్మికుల 30 కోట్ల రుణమాఫీని చేసినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి కి,నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రెడ్డి రాజ గోపాల్ రెడ్డి చిత్రపటాలకు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని పద్మశాలి సంఘం నాయకులతో కలిసి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు మాజీ అప్కో డైరెక్టర్ సు బాలయ్య కౌన్సిలర్ కొయ్యడ సైదులు,నాయకులు గోశిక రవీ, గోశిక వినయ్ కుమార్, బడుగు అంజయ్య, గోశిక ప్రభాకర్, గోశిక నర్సింహా, కర్నాటి శ్రీశైలం సుర్వి నర్సింహా గౌడ్ మొగుదల రమేష్ తదితరలు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి 18 వ వార్డ్ హనుమాన్ నగర్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం జరిగినది. అన్న ప్రసాదం దాత స్థానిక కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్తా భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. మరియు విగ్రహం దాత బొజ్జ యాదగిరి మార్తమ్మ అన్నప్రసాదం పంపిణీకి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ చేతుల మీదుగా అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొజ్జ యాదగిరి ఉపాధ్యక్షులు బొజ్జ రాజు కోశాధికారి బొజ్జ నరేష్ మరియు మాజీ వార్డ్ సభ్యులు కాసోజు గోవర్ధన చారి బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి చింతల సాయిలు కాసోజు మధు గుర్రం వెంకటేశం కడప ఓర్సు రాజు టి కృష్ణ నాగరాజ్ సూర్య ప్రకాష్ నరసింహ శ్రీకాంత్ మహేందర్ శివ మహేందర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుంకుమార్చన లో పాల్గొన్న మహిళా భక్తులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి విద్యానగర్ కాలనీలో విద్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద కాలనీ మహిళా భక్తులు గురువారం కుంకుమార్చన చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు ముత్యాల రామ నర్సమ్మ బొడ్డు నిర్మల సంధ్య ముట్కులోజు నీరజ వనం మమత బొబ్బిళ్ళ సుజాత మీసం నిర్మల దాడి పద్మ దాసోజు సంధ్య కొంపెల్లి లక్ష్మి బైరు మహేశ్వరి దండం నవనీత కోహెడ పారిజాత కాట్రగడ్డ ఝాన్సీ నల్ల మాస కృష్ణవేణి వైరు మౌనిక లంకల రాణి వీరమల్ల విజయలక్ష్మి అశ్విని ఆరే వనిత వై ప్రమీల డి అనిత మరియు కాలనీ మహిళా భక్తులు మరియు వినాయక అసోసియేషన్ అధ్యక్షులు దాసోజు సంపూర్ణాచారి కార్యదర్శి సత్తిరెడ్డి కోశాధికారి కోయాడ వెంకన్న గౌడ్ విద్యానగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు మండలోజు సుభాచారి కార్యదర్శి ముత్యాల హనుమంత రెడ్డి కోశాధికారి వనం రాజు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 12:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,సికింద్లాపూర్ గ్రామంలోని పిట్టల వాడకి చెందిన పిట్టల అజయ్ తండ్రి నర్సింలు, వయస్సు. 30 , వృత్తి కులీ అతని మోటార్ సైకిల్నెండర్ %ఝూ2కొూజీ%6099 గల దానిపై బుధవారం రోజున తేదీ 11.09.2024 నాడు సాయంత్రం6.30 గంటల కి సికింద్లాపూర్ నుండి నర్సాపూర్ కి బయలుదేరి వెళ్ళి మార్గ మధ్య లో పెధగొట్టిముక్కుల గ్రామ శివారు లోని బ్రిడ్జ వద్ద బైక్ పై అతివేగంగా వెళ్ళి బైక్ అదుపు తప్పి పక్కన ఉన్న చెట్టుకి గుద్దుకొని పక్కనే ఉన్న పొలంలో పడి చనిపోయాడని అతని బార్య పిట్టల శ్యామల దరఖాస్తు ఇవ్వగా శివంపేట ఎస్ఏ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పేకాట సావరంపై పోలీసుల దాడి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 12:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని ఓ వినాయక మండపంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు బుధవారం రోజున రాత్రి విశ్వసనియ సమాచారంతో పట్టుకోవడం జరిగింది. పేకాట ఆడుతున్న వ్యక్తుల నుండి 41,500 వేల రూపాయల నగదు 52 కార్డ్స్ ను స్వాధీనం చేసుకుని ఐదుగురుపై కేసు నమోదు ఎస్ఐ మైపాల్ రెడ్డి తెలపడం జరిగింది.

# నివాసయోగ్యంగా కనీస సౌకర్యాలు కల్పించాలి

చెత్త డంపింగ్ ను ఎత్తివేయాలి లబ్ధిదారులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలి షసిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్




ప్రభుత్వం పేదలకు ఇచ్చిన నివేశన స్థలాల్లో పేదలు ఇండ్లు నిర్మించుకుంటే,ఇండ్ల ముందు మున్సిపాలిటీ సిబ్బంది చెత్త డంపింగ్ చేస్తున్నారని, వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం రోజున జమ్మికుంట తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి ధర్నా నిర్వహించి,అనంతరం తాసిల్దార్ రమేష్ బాబుకు వినతి పత్రం ఇచ్చారు.తాసిల్దార్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తానని,అర్హులైన వారికి తప్పక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ 2006-07 సంవత్సరంలో నాటి,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలను గుర్తించి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 275, 278లో సుమారు 370 మంది పేదలకు నివేశన స్థలాల పట్టాలు పంపిణీ చేశారన్నారు. పట్టాలు పంపిణీ చేసి కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. 2009 సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మెటీరియల్ మరియు డబ్బులు రావడంతో చాలామంది ఇండ్లు నిర్మించుకున్నారని అన్నారు. స్థలాలు కేటాయించారే తప్ప కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో కొన్ని సంవత్సరాలు పాటు అనేక వ్యాయ ప్రయాసాల కోర్చి నివాసం ఉన్నారని, కొంతమంది ఆకతాయిలు బెదిరింపులకు పాల్గొనడంతో ఇల్లు విడిచి పట్టణంలో అద్దె ఇండ్లలో ఉంటున్నారని, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, రహదారుల నిర్మాణం లేకపోవడంతో లబ్ధిదారులు సంవత్సరాలపాటు తమ ఇబ్బందులను అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ స్పందించలేదన్నారుఅదే పేదలకు ఇచ్చిన స్థలంలో మున్సిపాలిటీకి 2001 సంవత్సరంలో డి ఆర్ సి సి, ఎఫ్ ఎస్ టి పి కి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి ఎమ్మార్వో పేదలకు కేటాయించిన స్థలాన్ని ఇతర అవసరాలకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. పట్టాలు ఇచ్చిన రెవెన్యూ అధికారులే ఇలా చేయడం దుర్మార్గమన్నారు.370 మంది లబ్ధిదారులకు 80 గజాల చొప్పున నాటి, నేటి కాంగ్రెస్ ప్రభుత్వమే గుర్తించి నివేశస్థలాలు కేటాయించిందని, వారందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రజల ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీదేనన్నారు. సంవత్సరాల తరబడి లబ్ధిదారులు తమకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఎమ్మార్వో మొదలుకొని, కలెక్టర్, మంత్రుల చుట్టూ పలుమార్లు తిరిగి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోగా కేటాయించిన స్థలంలో చెత్త డంపింగ్ చేయడం సరికాదన్నారు. వెంటనే చెత్త డంపింగ్ ని ఎత్తివేసి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు నిధులు మంజూరు చేసి కేటాయించిన స్థలంలోనే ఇండ్లు కట్టించి ఇవ్వాలని, నివాస యోగ్యంగా ఉండేందుకు త్రాగునీటి సౌకర్యం, కరెంటు సౌకర్యం, రహదారులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పొమ్మనలేక పొగబెట్టినట్లు మున్సిపాలిటీ సిబ్బంది తాము కట్టుకున్న ఇళ్ల ముందు చెత్త కుప్పలు పోయడంతో దుర్గంధం వస్తుందని, రోగాల బారిన పడుతున్నామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వానికైనా పేదలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఉంటుందని, నోటికి వచ్చిన ముద్దను తిరిగి లాక్కోనే ప్రయత్నాలు మానుకోవాలని, 370 మందిలో అందరూ కూడా కూలి చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న వారేనని, అద్దెలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నిరుపేదలే లబ్ధిదారులుగా ఉన్నారన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించి లబ్ధిదారులకు కేటాయించిన స్థలంలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, చెత్త డంపును ఎత్తివేయాలని వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. లేనియెడల బాధితుల పక్షాన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని, సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం బాధితులకు వెన్నంటే ఉంటుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, నాయకులు కొప్పుల శంకర్, చెలుపూరి రాములు లబ్ధిదారులు నాగిశెట్టి వెంకటేశ్వర్లు, పిక్కల కమల, దామెర సంతోష్, సత్తి సమ్మయ్య, గొర్రె స్వరూప, మాదాసు రవీందర్, సరిత, రాజ్యలక్ష్మి, పద్మ కొడారి రాజుతో పాటు 100మందికి పైగా లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ లో గణపతి పూజ...

లలితా సహస్రనామాలు, సరస్వతీ పూజ,

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



ఇల్లందకుంట అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు గణనాథుడికి సరస్వతీ పూజ మరియు గణనాథుడికి నిత్య పూజ తులసి పూజ చేయడం జరిగింది. జమ్మికుంట భవాని భజన మండలి వారిచే లలిత సహస్రనామాలు కార్యక్రమం మరియు జమ్మికుంట సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కాసం నాగరాజు,కార్యదర్శి సుద్దాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్, ట్రెజరర్ దొడ్డ వెంకన్న , గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కందెం వేణు, గుండా కేదారి, తమ్మిశెట్టి సాంబమూర్తి, కంభం పాటి శివశంకర్, గుండా అన్వేష్, గుడివాడ వెంకట సతీష్, భజనలు చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## మహిళలను అవమానిస్తే తీవ్ర పరిణామాలు

హుజురాబాద్ కు వస్తే చీర,గాజులు ఇవ్వడానికి మహిళలం సిద్ధంగా ఉన్నాం.

ఖబర్దార్ కౌశిక్ రెడ్డి.మహిళా కమిషన్ ముందు మోకరిల్లినా బుద్ధి రాలేదు.మహిళలు భిక్షమేస్తేనే ఎమ్మెల్యే అయ్యావు కౌశిక్ రెడ్డి గుర్తు పెట్టుకో..హుజురాబాద్ కు వస్తే చీర,గాజులు ఇవ్వడానికి మహిళలం సిద్ధంగా ఉన్నాం.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హుజురాబాద్ లో దుమారం చెలరేగాయి.పార్టీ మారిన ఎమ్మెల్యేలు చీర,గాజులు తొడుక్కోవాలని కౌశిక్ రెడ్డి తీవ్ర పదజాలాన్ని వాడగా అంతే ధీటుగా కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు.హుజురాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మహిళా విభాగం నాయకురాలు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉండి మహిళల్ని చులకనభావంతో చూస్తూ కించపరుస్తున్నాడని,భారతీయ సంస్కృతికి చీర,గాజులు ప్రతీక అని అలాంటి వాటిని చులకన భావంతో చూస్తే ఊరుకోమని హెచ్చరించారు.భార్య,బిడ్డను అడ్డుపెట్టుకొని గెలిచిన కౌశిక్ రెడ్డి మహిళల గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు.రాష్ట్ర గవర్నర్ ను కించపరిచి మహిళాకమిషన్ కు క్షమాపణ చెప్పిన ఇంకా బుద్ధి రాలేదని,మహిళలను అవమానించిన కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి వస్తే చీర,గాజులతో స్వాగతం చెప్పడానికి ఆడబిడ్డలం సిద్ధంగా ఉన్నామని,నీతులు చెప్పే కౌశిక్ రెడ్డి గతంలో కాంగ్రెస్ కు వెన్నుపోటు పొడిచి కేసిఆర్ మోచేతి నీళ్లు తాగలేదా అని ప్రశ్నించారు.పాడు మాటలు మాట్లాడే కౌశిక్ రెడ్డి ఇకపై ఇంటి పేరును పాడి కాకుండా పాడు కౌశిక్ రెడ్డిగా మార్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి ఫ్లెక్సీకి చీర,గాజులు వాయినంగా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ అధ్యక్షురాలు పుష్పలత,మండల అధ్యక్షురాలు లావణ్య,జమ్మికుంట మండల అధ్యక్షురాలు పూదరి రేణుక,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సుశీల,పుల్ల రాధ,బుర్ర రేణుక,మల్లీశ్వరి,సునీత,స్వరూప,తిరుమల,కరీమ మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ వర్కర్స్ నాన్ పర్మినెంట్ ఎంప్లాయిస్ సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ గౌడ్




ప్రజా గొంతుక/చండూరు: కాంట్రాక్ట్ వర్కర్స్ నాన్ పర్మినెంట్ ఎంప్లాయిస్ సమస్యల పరిష్కారానికి దశల వారి ఆందోళన పోరాట కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ గౌడ్ పిలుపునిచ్చారు. చండూరు మండల కేంద్రంలో సిఐటియు చండూరు మండల కమిటీ సమావేశం సిఐటియు సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది. ఫిక్స్డ టర్మ్ ఎంప్లాయ్మెంట్ సిస్టం వచ్చింది. 30 శాతం అప్రెంటిసీలకు అవకాశం ఇచ్చారు.పరిశ్రమలలో వివిధ రకాల పేర్లతో అనేక రూపాల్లో వెట్టి చాకిరి చేయించు కుంటున్నారని ఆరోపించారు.చట్టబద్ధంగా కనీస వేతనాలు ఇతర సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. పర్మినెంట్, పార్ట్ టైం, కాంట్రాక్ట్, కమిషన్ బేస్డ్ ,క్యాజువల్, అప్రెంటిసి, ట్రైనీషిప్, ప్రొహిబిషన్ తదితర కొత్త కొత్త పేర్లతో పరిశ్రమలలో నియామకాలు చేసుకుంటున్నారని, వీరికి తక్కువ వేతనాలు ఇస్తూ అపాయింట్మెంట్ లెటర్స్,గుర్తింపు కార్డులు,ప్లే స్లిప్పులు,ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, గ్రాడ్యుటీ లాంటి చట్టబద్ధ సౌకర్యాలు ఏమీ కల్పించడం లేదని అన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయకుండా 12 గంటలు పని చేయిస్తున్నారని,ఓవర్ టైం పేరుతో అదనంగా శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రమాదాలు జరిగిన సందర్భంలో ఎలాంటి నష్టపరిహారం చెల్లించకపోవడం తో కుటుంబాలు అనాథలుగా మారుతున్నాయని అన్నారు.ప్రభుత్వ శాఖలలో స్కీం వర్కర్లు, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్,యూనివర్సిటీలలో టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందిని అవుట్సోర్సింగ్ పద్ధతిన,విద్యుత్ రంగంలో, ఆర్టీసీలో అవుట్సోర్సింగ్ పద్ధతిన వేలాది మందిని నియమించుకొని ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా,ఉద్యోగ భద్రత లేకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు.ప్రభుత్వ,ప్రైవేటు రంగాలలో ఉద్యోగ భద్రత లేకుండా వివిధ పేర్లతో పనిచేస్తున్న కార్మికుల సమస్యల అధ్యయనం కోసం సెప్టెంబర్ నెల లో సర్వే చేయాలని సిఐటియు అఖిలభారత కమిటీ నిర్ణయించిందని తెలిపారు.సెప్టెంబర్ 11 నుండి 16 వరకు వివిధ ప్రాంతాలలో ఉద్యోగులు కార్మికులను కలిసి సర్వే చేసి సమస్యలు గుర్తించి సంతకాల సేకరణ చేయాలని కోరారు. సెప్టెంబర్ 20 నుండి 26 వరకు అధికారులకు వినతి పత్రాలు, సమస్యలపై ముద్రించిన కరపత్రాల పంపిణీ, వివిధ సంస్థలలో గ్రూప్ మీటింగ్స్, సదస్సులు జరుపాలని, అనంతరం ఈనెల 28న జిల్లా కలెక్టరేట్ మహాధర్నా,30న చలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా జరుగుతుందని అన్నారు.నల్గొండ జిల్లాలో ఈ కార్యక్రమాల జయప్రదం కోసం కార్మిక వర్గం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిఐటియు సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు నల్లగంటి లింగస్వామి,ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు పున్న వేదావతి, కే.శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి ఇక లేరు.

ప్రజా గొంతుక న్యూస్ డిస్క్.



ప్రముఖ రాజకీయవేత్త, వామపక్ష యోధుడు, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (సీతారాం ఎంచురీ ) (72) కన్నుమూశారు. ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్తో దిల్లీ ఎయిమ్స్లో కొద్ది వారాలుగా చికిత్స పొందిన ఆయన ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త, కాలమిస్ట్గా గుర్తింపు పొందిన ఏచూరి.. 1992 నుంచి పార్టీ పొలిట్బ్యూరో సభ్యుడిగా ఉన్నారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు.బాల్యం హైదరాబాద్లోనేసీతారాం ఏచూరి మద్రాస్ (ప్రస్తుతం చెన్నై)లో తెలుగు కుటుంబంలో 12 ఆగస్టు 1952న జన్మించారు. ఆయన తండ్రి సర్వేశ్వర సోమయాజుల ఏచూరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్లో ఇంజినీర్. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారి. ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎస్ మోహన్ కందాకు మేనల్లుడు. ఏచూరి బాల్యం హైదరాబాద్లోనే గడిచింది. ఇక్కడి ఆల్ సెయింట్స్ హైస్కూల్లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం దిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్లో చేరారు. 1970లో సీబీఎస్సీ హయ్యర్ సెకండరీ పరీక్షల్లో ఆల్ ఇండియా ర్యాంకర్గా నిలిచారు. ప్రఖ్యాత సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థికశాస్త్రంలో బీఏ పూర్తి చేశారు. జేఎన్యూ నుంచి ఎంఏ పట్టా పొందారు. అక్కడే పీహెచ్డీలో చేరినా ఎమర్జెన్సీ సమయంలో అరెస్టు కావడంతో దాన్ని కొనసాగించలేకపోయారు. సీతారాం మొదటి భార్య ఇంద్రాణి మజుందార్. జర్నలిస్టు సీమా చిశ్తీని రెండో వివాహం చేసుకున్నారు. ఆయనకు ముగ్గురు సంతానం.విద్యార్థి నేతగా రాజకీయాల్లోకి,ఎస్ఎఫ్ఐ విద్యార్థి నేతగా 1974లో సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం మొదలైంది. 1975లో జేఎన్యూ విద్యార్థిగా ఉన్నప్పుడు సీపీఎంలో చేరారు. ఎమర్జెన్సీ సమయంలో అరెస్టయిన వారిలో ఆయన కూడా ఒకరు. జేఎన్యూ స్టూడెంట్స్ యూనియన్కు మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సీపీఎం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కరాత్తో కలిసి జేఎన్యూను వామపక్ష కోటగా మార్చారు. ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. 1984లో సీపీఎం కేంద్ర కమిటీలో చేరారు. 1992లో పార్టీ పొలిట్బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ సీపీఎం మహాసభల్లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పటినుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు.

ప్రజా గొంతుక
శుక్రవారం 13సెప్టెంబర్ 2024

## మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా ఎదగాలి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట్ల గ్రామంలో గణేష్ గ్రామ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేసే లక్ష్యంలో దీక్షకుంట మహిళా సంఘాలు ముందుండాలని సూచించారు అదేవిధంగా , వివో ల ద్వారా స్వయం సహాయక గ్రూపులకు 5,00000 లక్షల రూపాయలు చెక్కుల పంపిణీ చేశారు మహిళా సంఘాలకు జ్యూట్ బ్యాగులను అందించారు ఈ కార్యక్రమంలో , ఏపీఎం శ్రీనివాస్ , సిసి రవీందర్ వివో ఏ యాకాంబరం, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ , నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, దీక్షకుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు కుమార్ స్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , పులి నవీన్, రాంబాబు, కిరణ్, కొండల్ రెడ్డి, జక్కుల రాజు, గ్రామైక్య సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రను జయప్రదం చేయండి

/ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు గట్టు సుధాకర్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరోవ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హరిహర కళాభవన్లో తెలంగాణ ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమం 27.9.2024 న నిర్వహించడం జరుగుతుంది.కాబట్టి దీనిలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమకారుల చైతన్యాత్రను నిర్వహిస్తున్నారనీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ మాట్లాడుతూ అన్నారు.యొక్క యాత్ర ముఖ్య ఉద్దేశం ఉద్యమకారులకు దక్కాల్సినటువంటి హక్కులను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతూ తెలంగాణ ఉద్యమకారులను ఏకం చేస్తూ తెలంగాణ ఉద్యమకారులను జాగృతం చేస్తూ ఈ యొక్క చైతన్య యాత్రను ప్రారంభించడం జరిగింది.దీనిలో భాగంగా 15.9.2024 ఆదివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు చైతన్య యాత్ర చేరుకుంటుంది.రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారులని ఉద్దేశించి మాట్లాడతారు.అదే విధంగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరుగుతుంది కాబట్టి మన మండలంలోని తెలంగాణ ఉద్యమకారులు ప్రతి ఒక్కరు ఆదివారం రోజు ఉదయం 9 గంటలకు చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణంలో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించ బడును. కాబట్టి తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొని ఈ యొక్క చైతన యాత్రను జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం.

## నాణ్యతతో ఎన్.సి.డి సర్వే నిర్వహించాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
వైద్య పరీక్షల ఫలితాలు త్వరితగతిన టీ-హబ్ ద్వారా అందజేయాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



జిల్లాలో జరుగుతున్న ఎన్.సి.డి సర్వే నాణ్యతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నాన్ కమ్యూనికబుల్ డిసిసెస్ సర్వే, టీ-హబ్ నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో జరుగుతున్న ఎన్.సి.డిసర్వే నాణ్యతతో నిర్వహించాలని, ప్రజల బీపీ, షుగర్ లెవెల్స్ సరిగ్గా పరీక్షించి నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సబ్ సెంటర్ పరిధిలో ఎన్.సి.డి. సర్వే పరిధిలో లక్ష్యాలను నిర్దేశించి దానికి అనుగుణంగా ఇంటింటి సర్వే జరుగుతుందా లేదా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.ఎన్.సి.డి. సర్వే నాణ్యతను ఆకస్మికంగా వైద్యాధికారులు తనిఖీ చేయాలని, ర్యాండం క్వాలిటీ చెకప్ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా నిర్వహించే వైద్య పరీక్షలకు ఫలితాలు త్వరితగతిన వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు.టీ- హబ్ దగ్గర అందించే శాంపిల్స్ కు గంటన్నర వ్యవధిలో ఫలితం అందజేయాలని, అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ల నుంచి వచ్చే శాంపిల్స్ కూడా అదే రోజు ఫలితం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ప్రోగ్రాం అధికారి రాజమౌళి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో యువత ముందు ఉండాలి......

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



యువత సమాజసేవలో ముందు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఫార్మసీ కళాశాలలో భారత్ దేఖో అనే స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన యూత్ ఫెలోషిప్ లర్నింగ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, చదువుకుంటున్న యువత సమాజసేవలో భాగస్వామ్యం కావాలని, వారు నివసిస్తున్న గ్రామాలలోని బడి ఈడు పిల్లలకు ప్రతి వారం ఒకరోజు లేదా రెండు రోజులు కొంత సమయం కేటాయించాలని కలెక్టర్ తెలిపారు.గ్రామంలో ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల కోసం వివిధ రకాల అభ్యాసన కృత్యాలు నిర్వహించి చిన్నపిల్లల అభ్యాసన లేని సామర్థ్యాన్ని తొలగిస్తూ వారితో మమేకమై విద్య పట్ల, పాఠశాల పట్ల సానుకూల దృక్పథం ఏర్పడే విధంగా యువత కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.భారతదేఖో అనే స్వచ్ఛంద సంస్థ చేపట్టిన లర్నింగ్ ఫెలోషిప్ కార్యక్రమం క్రింద 60 మంది డిగ్రీ చదివే విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛందంగా వాలంటరీ తీసుకుని ఎన్నుకున్న గ్రామాలలో పాఠశాలలోని విద్యార్థులకు వివిధ రకాల అభ్యసన సామర్థ్యాలు చేయించడానికి సిద్ధంగా ఉన్నందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించిన భారత్ దేఖో స్వచ్ఛంద సంస్థకు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్, భారత్ దేఖో స్వచ్ఛంద సంస్థ సభ్యులు అసరా అబిజిత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభమైన గైనకాలజిస్ట్ సేవలు.

జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో రాబోయే రోజుల్లో మరిన్ని మెరుగైన సేవలు. ప్రభుత్వ హాస్పిటల్ కు తాకిన రోగుల తాకిడి.
పరిశుభ్రంగా మారిన ప్రభుత్వ హాస్పటల్ ఆవరణం. హాస్పటల్ సూపర్డెంట్ పి శ్రీకాంత్ రెడ్డి.
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ కు రోగుల తాకిడి పెద్ద కొద్ది రోజులుగా హాస్పిటల్ లో గైనకాలజిస్ట్ సేవ లేకపోవడంతో ప్రభుత్వ హాస్పటల్ కి వచ్చే పేషెంట్ల సంఖ్య గణనీయంగా గత మూడు రోజుల క్రితం ఇన్చార్జి సూపర్డెంట్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ రెడ్డి హాస్పిటల్ అభివృద్ధి కొరకు చిన్న చిన్న మార్పులు చేస్తూ రోగులకు మెరుగైన వైద్య గురువారం నుండి ప్రభుత్వ హాస్పిటల్లో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని అందులో భాగంగానే గైనకాలజిస్ట్ డాక్టర్ అందరు బాటలో ఉండడంతో భారీగా గర్భిణీ స్త్రీలు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఒకవైపు గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాకుండా గురువారం ఆపరేషన్ కూడా నిర్వహించి ఒక డెలివరీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ ఆవరణంలో ఉన్న చెత్తా చెదారాన్ని గురువారం హాస్పిటల్ ఇన్చార్జి సూపర్డెంట్ పి శ్రీకాంత్ రెడ్డి జెసిబి సహాయంతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ ఆవరణంలో పేరుకుపోయిన చెత్త చెదారని తొలగించడం జరిగిందని పిచ్చి మొక్కలతో ఆవరణ మొత్తం అధ్వానంగా ఉందని దీని ద్వారా విపరీతమైన దోమలు రావడంతో హాస్పటల్ కు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగ కూడదని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా పోస్టుమార్టం రూమ్ ఆవరణంలో కూడా అపరిశుభ్రంగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పోస్ట్ మార్టం రూము ను నీట్ గా చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. హాస్పిటల్ కి వస్తే రోగం నయం కావాలి కానీ ఇక్కడికి వస్తే మరొక రోగం రాకూడదని అందుకే హాస్పటల్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం కొరకు తన వంతు ప్రయత్నం చేస్తున్నానని ఆయన తెలిపారు.

## ప్రైవేటు, అధ్యాపకులు, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

టిపి టిఎల్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ, విజయ్ కుమార్,
టిపి టిఎల్ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రైవేటు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టిపి టిఎల్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ, విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. టిపి టిఎల్ ఎఫ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో సీనియర్ అధ్యాపకులు, ఉపాధ్యాయులను తెలంగాణ ప్రైవేట్ ఆధ్వర్యంలో జె. నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో దశాబ్ద కాలం పైగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో సేవలందిస్తున్న సీనియర్ ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు.ఈకార్యమానికిముఖ్య అతిథిగా రాష్ట్ర కన్వీనర్ ఏ. విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బందిని కార్మికులుగా గుర్తించి, వారికి గుర్తింపు కార్డులు, భీమా, ఈ.ఎస్.ఐ., పి.ఎఫ్., గ్రాట్యుటీ వంటి సదుపాయాలు కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని సూచించారు.ప్రైవేట్ ఉపాధ్యాయుల పేద కుటుంబాల నేపథ్యాన్ని గుర్తించి, వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు లేదా ఇందిరమ్మ ఇళ్లు, వంటి పథకాల్లో సముచితమొన స్థానం ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బందిని రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా అన్ని హక్కులు అందడం సులభమని చెప్పారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వంవెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, అలాగే కనీస వేతనాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి.పి.టి.ఎల్.ఎఫ్ జిల్లా కన్వీనర్ జె. నర్సింహరావు, రాష్ట్ర నాయకులువిజయ్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం, రాంబాబు, ఉయ్యాల నర్సయ్య, దోసపాటి వీరయ్య, నాగమణి, శ్రీనివాస్,సోమరాజు, సైదిబాబు, ,దుర్వాసు,డాక్టర్ పృథ్వీరాజ్, ,ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లోని మిగులు సీట్ల భర్తీకి భారీ స్పందన

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల సెప్టెంబర్,12



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో మిగిలిపోయిన ఎస్సీ ఖాళీల భర్తీకి కాళేశ్వరం జోన్ జోనల్ అధికారి హెచ్.అరుణ కుమారి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట్ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాల లో గురువారం నిర్వహించిన కౌన్సెలింగ్ కి మంచిర్యాల, అసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుండి వందలాదిగా విద్యార్థిని విద్యార్థులతో తల్లిదండ్రులు హాజరైనారు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా గురుకుల పాఠశాలల్లోని సీట్లకు ఇంత భారీ సంఖ్యలో విద్యార్థులు హాజరవటంతో గురుకులాల్లో విద్యార్థులు చదివేందుకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తుంది. పాత ఆదిలాబాద్ రీజియన్ పరిధిలోని 8 బాలుర, 9 బాలికల పాఠశాలలలో, 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఉన్నటువంటి 212 ఖాళీల సీట్లకు సుమారుగా 650 పైన దరఖాస్తులు వచ్చాయని, కౌన్సెలింగ్ లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తరగతుల వారిగా సిబ్బందికి భాధ్యతలు అప్పగించి కౌన్సెలింగ్ నిర్వహించినట్లు జోనల్ కో - ఆర్డినేటర్ హెచ్. అరుణ కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల లక్షెట్టిపెట ప్రిన్సిపాల్ పి.రమ కల్యాణి, ఏ ఆర్సీ ఓ కె. మహేశ్వర్ రావు, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ లు అయిన, లలిత కుమారి, సంతోష్, మోహన్, ప్రేమరాణి, రమాదేవి, రవికుమార్ లతో పాటుగా అధ్యాపకులు మరియు డాటా ఎంట్రీ ఆపరేటర్లు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సెక్యూరిటీ సిబ్బంది ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ తరగతులు ముగింపు



ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి )సెప్టెంబర్ 12/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి కాలరీస్ సెక్యూరిటీ సిబ్బంది 46వ బ్యాచ్ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమం 2024 సెప్టెంబర్ 12 శుక్రవారం మధ్యాహ్నం 01.00 గం.లకు యస్%ఆ% పిసి ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించారు .ఈ సందర్భంగా కె. శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) మాట్లాడుతూ మన సింగరేణిలో అత్యధిక మరణాలు కేవలం రోడ్డు ప్రమాదాల వల్లే జరుగుతున్నాయి అని, ప్రస్తుత కాలంలో చాలా మరణాలు కేవలం రోడ్డు ప్రమాదాల వల్లే జరుగుతున్నాయి అని, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన లేక, ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి, సకాలంలో గమ్యాన్ని చేరుకోలేక పోతున్నామని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలపై, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పెంచుకోవాలి అని, శిక్షణా కాలంలో నేర్చుకున్న అన్ని అంశాలు విధులలో అన్వయిస్తూ, యస్%ఆ% పిసి విభాగము పేరు ఇనుమడింప చేయాలని తెలియజేశారు.అనంతరం ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక కాబడిన యస్.రాంమోహన్ రావు, యస్. శ్రీనివాస్ కు బహుమతులు అందజేశారు.సెక్యూరిటీ సిబ్బంది తరపున ముఖ్య అతిథి చేతుల మీదుగా జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు నిత్యావసర వస్తువులను అందజేశారు.ఈ కార్యక్రమంలో యం.డి. జాకీర్ హుస్సేన్, ట్రైనింగ్ అధికారి, కె. సత్యనారాయణ, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వనమహొత్సవం ఉపాధి హామీ పనులపైన సమీక్ష సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరుమండలకేంద్రం లో గురువారం రోజు మండల పరిషత్ కార్యాలయంలో వనమాహొత్సవ కార్యక్రమం పైన, ఉపాధి హామీ పనుల పైన సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ రాములు నాయక్.వారు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్క సంరక్షణ చర్యలు చేపట్టాలని కార్యదర్శులకి, ఫీల్డ్ అసిస్టెంట్ కి ఆదేశాలు ఇచ్చారు. గ్రామాలలో పారిశుధ్య పనులు రెగ్యులర్ గా చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశం లో ఏపీఓ బి రమేష్,ఈసీ ఎస్ శ్రీనివాస్, ఉపాధి హామీ టీఏలు ఎ మల్లేష్, డి శ్రీశైలం, జె యాదిరెడ్డి, డి నిర్మల, కంప్యూటర్ ఆపరేటర్ బి శ్రావణ్ కుమార్,సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఉపాధి హామీ పథకం సిబ్బంది

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం కార్యాలయం ముందు సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలంలో పని చేస్తున్న ఉపాధి హామీ పథకం కంప్యూటర్ ఆపరేటర్ సాయికిరణ్ బుధవారం రోజు సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మరణించారు. మృతుడు సాయికిరణ్ ఆత్మకు శాంతి కలగాలని ఆత్మకూరు(ఎం) మండలం ఉపాధి హామీ సిబ్బంది మరియు ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమేష్, ఈసీ శ్రీనివాస్, టీఏలు మల్లేష్, శ్రీశైలం, యాదిరెడ్డి, నిర్మల, కంప్యూటర్ ఆపరేటర్ శ్రావణ్ కుమార్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు ఇస్తారి,సురేష్, సుమలత, యాదమ్మ, నర్మద, రేణుక, ధనలక్ష్మి ,శైలజ, శ్రీనివాస్, రవిందర్ రెడ్డి,కిష్టయ్య,రాములు, మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టలా పై అవగాహన...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



పెద్దపల్లి జిల్లా లోని ఆర్. ఆర్ గార్డెన్ రంగంపల్లి నందు పెద్దపల్లి జిల్లా మహిళా సాదికరిత కేంద్రం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యకారమం లో జిల్లా మహిళా సాదికరిత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్,చెంద్రు.స్వప్న, ఫైనాన్స్ లిటరసీ,సేరు. సంధ్యా రాణి మాట్లాడుతూ,, ఆడపిల్లల సంఖ్య రోజు రోజు కు తగ్గిపోతుందని, ఆడపిల్లల రేటును పెంచడం, మరియు శిశు మరణాల రేటును తగ్గించడమే బేటీ బచావో బేటీ పడవో ముఖ్య ఉద్దేశమని తెలిపారు.మహిళలు బధ్రత కొరకై సఖి వన్ స్టాఫ్ సెంటర్ 181మరియు షి టిం, భరోస వంటి బధ్రత కేంద్రాలు ఉన్నాయని, తెలిపారు వివిధ రకాల హెల్ప్ లైన్ నంబర్లు 1098,1930,14567,గురించి వివరించారు ఆపద వేలల్లో ఈ నంబర్లను వినియోగించు కోవలని తెలిపారు మరియు రుతుక్రమ పరి శుభ్రత , మరియు మెన్స్త్రువల్ కప్ వినియోగం, ఉపయోగం తెలిపారు దీని వాడకం వలన మహిళలో వచ్చే గర్భాశయ క్యాన్సర్లు తగ్గించ వచ్చని తెలిపారు మరియు పిల్లలకు క్లాత్ ప్యాడ్ వాడాలని దాని ఉపయోగం గురించి తెలిపారు అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, మరియు పిల్లల కొరకు ఉన్నత విధ్యా విధానం స్కాలర్ షిప్ ల గురించి వివరించారుఈకార్య క్రమంలో వార్డ్ కౌన్సిలర్ మాధవి,మరియు ఆర్ .పి.శారద,రేణుక,మహిళలు పాల్గొన్నారు.

# గణపతి నిమర్జనం భక్తిశ్రద్ధలతో చేయాలి

వినాయక ఉత్సవ కమిటీ కన్వీనర్ కర్రె వినోద్ కుమార్



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో దళిత యువజన సంఘం ఆధ్వర్యంలో చిన్న గేట్ బాబూ జగ్జీవన్ రామ్ ప్రధాన చౌరస్తాలో నెలకొల్పిన బొజ్జ గణపయ్య పూజ కమిటీ కన్వీనర్ కర్రె వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు.కుల్కచర్ల మండలంలోని వివిధ గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. సాయంత్రం సమయంలో చిన్నారులు కోలాటాలతో, ఆటపాటలతో అలరిస్తున్నారని తెలిపారు.9 గంటల తర్వాత భజన మండలి సమక్షంలో భక్తిశ్రద్ధలతో అనేక భక్తి కీర్తనలు భజన మండలి వారు ఆలకించడము జరుగుతుందన్నారు.కానీ గణపతి విగ్రహాలను ప్రతిష్టించినప్పుడు చూపెట్టే భక్తిని ఐదు రోజులలో నిమర్జనం చేసేటప్పుడు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహించడం లేదని వాపోయారు. ముఖ్యంగా చెరువులో నిమజ్జనం చేసేటప్పుడు విగ్రహాలను తోసి పారేయడం,ఎక్కి తొక్కడము,నీళ్ల లేని చోట పారవేయడం వంటివి చేయరాదని అన్నారు.నిమజ్జన నియమాలను తెలుసుకొని భక్తిశ్రద్ధలతో చేయాలని సూచించారు.అన్ని రోజులు నిస్టనియమాలతో పూజలు అందుకొని భక్తిశ్రద్ధలతోటి పూజింపబడిన గణపయ్యను భక్తి భావంతో నిమజ్జనం చేయాలని వినాయక కమిటీ నాయకులకు తెలియజేశారు.

# స్పష్టమైన ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ ఆశీష్
ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 12.24



ఓటర్ జాబితా పక్కాగా రూపొందించేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వేకు తోడ్పాటు ను అందించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు బూతు లెవెల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇంటింటి సర్వే ను వేగవంతం చేయాలని చెప్పారు. జుక్కల్ నియోజకవర్గంలో 78, ఎల్లారెడ్డి లో 74, కామారెడ్డి లో 49 శాతం ఇంటింటి సర్వే పూర్తయిందని పేర్కొన్నారు. ఓటర్ జాబితా నుంచి మృతి చెందిన వారి పేర్లు తొలగించాలని, మార్పులు, చేర్పులను నిర్ణీత ఫారం లో నమోదు చేసుకోవాలని సూచించారు. జనవరి ఒకటి,2025 నాటికి 18 ఏళ్ల నిండిన యువతీ, యువకుల నుంచి ఓటు హక్కు కోసం ఫారం -6 ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. అక్టోబర్ 18 లోగా ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. సంబంధిత తహసీల్దార్ లో సహకారంతో పోలింగ్ బూత్ రేషనలైజేషన్ కు ప్రతిపాదించాలని సూచించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ గౌడ్, తహసీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :గణనాథుడు ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని సూర్యాపేట మున్సిపాలిటీ 42వ వార్డ్ కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ నాగార్జున అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఇందిరా పార్క్ సమీపంలో మున్సిపల్ క్వార్టర్స్ వద్ద శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గత 16 సంవత్సరాలుగా శ్రీసాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బ్రహ్మదేవర మధు, సంకురసెట్టి చంద్రశేఖర్, దాచేపల్లి సత్యనారాయణ, సంకురశెట్టి శ్రీశైలం, వినోద్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# భూ ఆక్రమణల పై కఠిన చర్యలు...

అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:





జిల్లాలోని ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములలో జరిగిన భూ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సంభందిత అధికారులతో భూ ఆక్రమణల పై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, మండలాల వారీగా ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములు, నాలాల పై జరిగిన ఆక్రమణలను గుర్తించి నివేదిక అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములు, నాలాలను ఆక్రమించి ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలను వెంటనే తొలగించాలని, ఇప్పటికే జరిగిన నిర్మాణాలపై నివేదిక రూపొందించి చట్ట ప్రకారం వాటిపై సైతం కఠిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ కళా భవన్ కోసంస్థలంకేటాయించండి...

ఎమ్మార్పీఎస్ నాయకు లు,జాతీయకార్యదర్శికొంకలభీమన్న,డిమాండ్.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబగద్వాలజిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా,అలంపూర్,చౌరస్తాలోగలప్రభుత్వభూమిలోఅంబేద్కర్,కళాభవన్ కొరకు ఎంఆర్ పిఎస్ సీనియర్,నాయకులుకొంకల.భీమన్నఆధ్వర్యంలోఎమ్మార్పీఎస్,నాయకులు,కార్యకర్తలు స్థల పరిశీలన చేశారు.అనంతరం విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు,ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కొంకలభీమన్నమాట్లాడుతూ, అలంపూర్ చౌరస్తాలోని సర్వే నెంబర్ 250 /సి లో ప్రభుత్వ భూమి కలిగి ఉన్నది.అట్టి భూమిని కొందరు బడా రియల్ వ్యాపారులుకబ్జాచేశారుఈ,వ్యవహారంపైగతంలోఎమ్మార్పీఎస్ఉద్యమం చేయగా అప్పటి జాయింట్,కలెక్టర్,సంగీత స్పందించి అక్రమ నిర్మాణాలనుకూలగొట్టడం జరిగిందని ఆయన అన్నారు.నాటి నుంచి నేటి వరకు కొంతమంది రాజకీయ నాయకులుభూఅక్రమదారులతో కుమ్మకై కోట్లు విలువవేసేఅసైన్డ్,భూములనుకబ్జాచేయడానికిప్రయత్నాలుచేస్తున్నారు.వారుఎన్నిప్రయత్నాలు చేసిన అప్పటి నుండి ఇప్పటి దాకా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది.కాబట్టి ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ మరియుస్థానికప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే విజేయుడు,అలంపూర్ కాంగ్రెస్,పార్టీనియోజకవర్గ ఇంచార్జ్,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,సమగ్రవిచారణ చేయించిభూఅక్రమదారులపైచర్యలుతీసుకోవాలని డిమాండ్ చేస్తూ, అదేవిధంగాఅట్టిభూమిలో అంబేద్కర్ కళా భవన్,కిస్థలంకేటాయించాలనిడిమాండ్,చేశారుమఈ నియోజకవర్గంలో ఎక్కడ కూడా ప్రభుత్వ భవనాలులేకవిద్య,విజ్ఞానం,కళలు,సాహిత్యం అనే విషయాలపైన సభలు సమావేశాలు పెట్టిచర్చించుకోవడానికి ఒక వేదిక కచ్చితంగా అవసరం కాబట్టి కోట్లు పెట్టి భూమి కొనాల్సిన అవసరం లేకుండా అలంపూర్ చౌరస్తాలో గల ప్రభుత్వ భూమిలో అంబేద్కర్ కళాభవన్ కు స్థలం కేటాయించేలా అందరుసహకరించాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.ఈ,విషయంలోకొంతమంది స్వార్థపరులు తమ స్వలాభాల కోసం ఒంటెద్దుపోకడగాఉద్యమంపేరుచెప్పి,తప్పుడుపైరవీలుచేస్తున్నట్టు వారినిఅధికారులు,ప్రజాప్రతినిధులుగమనించగలరని ఎమ్మార్పీఎస్ పక్షానవిజ్ఞప్తిచేస్తున్నాము.అట్టి ప్రభుత్వ స్థలంలో అంబేద్కర్ కళ భవన్ తోపాటుమిగిలిన భూమిని భూమిలేని నిరుపేదలకు పంచాలని డిమాండ్చేస్తున్నా మనీ ఆయన అన్నారు.అలా కాకుండా ఎవరైనా అట్టి భూమిని కబ్జాచేయాలని ప్రయత్నిస్తే,ఎమ్మార్పీఎస్ ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతుందని కొంకలభీమన్నహెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మస్తాన్ మాదిగ,జిల్లాఉపాధ్యక్షులు అడ్డాకుల ఎలీషా మాదిగ,శ్రీనుమాదిగ,పురుషోత్తంమాదిగ,విజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసినవర్క్ మెన్ఇన్స్పెక్టర్లకుఓరెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్



ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) సెప్టెంబర్ 12/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లకు ఓరియన్టేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కార్యక్రమమును కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు తేదీ. 2024 సెప్టెంబర్ 2 నుండి 2024 సెప్టెంబర్ 12 వరకు నిర్వహించారు .ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం నకు ముఖ్యఅతిథిగా ఎస్ఓటు జిఎం, కొత్తగూడెం ఏరియా జీవి కోటి రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ కార్యక్రమము తేదీ.02.09.2024 నుండి 12.09.2024 వరకు కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న వర్క్ మెన్ ఇన్స్పెక్టర్స్ కు ఈ పది రోజుల ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వర్క్ మెన్ ఇన్స్పెక్టర్స్ వారు పని చేసే డిపార్ట్మెంట్ మరియు మైన్స్ నందు అందరికీ రక్షణ తో ఎలా పని చేయాలో తెలియజేయాలని తద్వారా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేయగలుగుతామని తెలియజేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వర్క్ ఇన్స్పెక్టర్స్ తో ఎటువంటి యాక్సిడెంట్ జరగకుండా రక్షణతో బొగ్గు ఉత్పత్తి మరియు రవాణాకు అవసరమైన సలహాలను సూచనలను అడిగి తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎస్.ఓ. టు జి.యం తో పాటు డిజిఎం(పర్సనల్), బి. శివ కేశవరావు, ఎం.వి.టి.సి మేనేజర్ జి. లక్ష్మణ్, వి.టి.సి ఆఫీసర్ కలవల చంద్రశేఖర్, కొత్తగూడెం ఏరియా సేఫ్టీ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, వి.టి.సి స్టాఫ్ మరియు శిక్షణకు వచ్చిన ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో గురువారం రాంనగర్ నివసిస్తున్న తేజస్వి 28 ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పై ఉన్న వైపుకు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది ఇంటికి వచ్చిన భర్త రాజు డోర్ కొట్టినతీయకపోవడంతో డోర్ పగలకొట్టి లోపలికి వెళ్లి చూడగా చున్నీతో ఉరి వేసుకొని విగీత జీవిగా వేలాడుతుంది సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆత్మహత్యకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తున్నామని పట్టణ రెండో ఎస్సై రజిత తెలియజేసినారు పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినారు మృతురాలి భర్త రాజుతోపాటు కొడుకు కూతురు ఉన్నారు



## జిల్లాలో ఏడవ జాతీయ పోషణ మాసం నిర్వహణ.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 12.24.



గురువారం రోజున మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏడవ జాతీయ పోషణ మాసంలో భాగంగా కే.జీ. బీ.వీ. టెక్రియల్, జెడ్.పి.హెచ్.ఎస్. టేక్రియల్ పాఠశాలల విద్యార్థులకీ రక్తహీనత పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తహీనత పట్ల విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తూ రక్తహీనతను తగ్గించుటకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అదే విధంగా కలెక్టర్ మాట్లాడుతూ కిషోర్ బాలికలు రక్తహీనత లేకుండా పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని తగిన వైద్య పరీక్షలు చేసుకోవాలని , అవసరమైన చికిత్సలు తీసుకోవాలని సూచించారు. అలాగే అన్ని పాఠశాలలో కిషోర్ బాలికలకు తగిన పరీక్షలు ఎప్పటికప్పుడు చేస్తూ ఉండాలని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో 363 మంది విద్యార్థినులకు రక్తహీనత పరీక్ష చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియ, వైస్ చైర్మన్ అనిత, బి డబ్ల్యు బావయ్య డిఎంహెచ్వో చంద్రశేఖర్ ,డి.ఈ.ఓ రాజు, సిడిపిఓలు, సూపర్వైజర్లు హెల్త్ డిపార్ట్ స్టాఫ్ , ఏ .ఎన్.ఏం.లు, ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల గుండెల్లో నిలిచిన యోధుడు సీతారాం ఏచూరి ఇకలేరు

వలిగొండ సెప్టెంబర్ 12 ప్రజా గొంతుక ప్రతినిధి



పేద ప్రజల గుండెల్లో నిలిచిన యోధుడు సీతారాం ఏచూరి ఇక లేరు అని ఆయన మరణం పేద ప్రజలకు తీరని నష్టమని గురువారం వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం మండల కార్యదర్శి సిరిపంగి స్వామి ఐ ఎఫ్ టి యు ఉమ్మడి. జిల్లా కార్యదర్శి. శీలం స్వామి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి పేద ప్రజలను భూమి మీద బ్రతకడానికి వీలు లేదన్న సమయంలో కమ్యూనిస్టు పార్టీలు మావోయిస్టులు కావచ్చు ఎంఎల్ పార్టీలు సిపిఎం సిపిఐ కావచ్చు వామపక్ష పార్టీలు వీరు పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసిన జ్ఞాపకాలు ఇప్పటికి పేద ప్రజల గుండెల్లో నిలిచాయన్నారు అందుకే ప్రజలు కమ్యూనిస్టు పార్టీలను ఆదరిస్తున్నారని వారన్నారు సీతారాం ఏచూరి చిన్నప్పటినుండి విప్లవ భావాలకు ఆకర్షితుడై అంచలంచెలుగా ఎదుగుతూ సిపిఎం పార్టీలో జాతీయ రాజకీయాల్లో జాతీయ కార్యదర్శిగా అనేక పదవులు చేపడుతూ కమ్యూనిస్టు పార్టీకే వన్నె. తెచ్చిన గొప్ప యోధుడని వారు కొనియాడారు సీతారాం ఏచూరి. మరణం తీరని లోటని వారి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం ఘటన కార్యదర్శి గర్దాస్ నరసింహ ధ్యాన బోయిన యాదగిరి వేముల లక్ష్మయ్య చింతల నరసింహ పూలెపాక గణేష్ భక్తుల వెంకటేశం సింగారపు వెంకటేశం ఈతాప శ్రీనివాస్ మేకల మల్లేశం మైసొల్ల. నరేందర్ సాయికుమార్ వంశీ తదితరులు పాల్గొన్నారు

## ప్రణాళికాబద్ధంగా గణేష్ నిమజ్జనం ఏర్పాటు చేయాలి

అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్
సెప్టెంబర్ 16న వైభవోపేతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లాలో గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకావాలని అన్నారు. జిల్లాలోని ప్రతి మున్సిపాలిటీ, మండల స్థాయిలో గణేష్ నిమజ్జనాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ్ కమిటీ సభ్యులు సమన్వయ సమావేశాలు నిర్వహించు కోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందు కు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి సర్టిఫై చేయాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. మన జిల్లాలో సెప్టెంబర్ 16న వినాయక నిమజ్జనం జరుగుతుందని, ముఖ్యంగా పెద్దపల్లి పట్టణంలో ఎల్లమ్మ చెరువు, గోదావరిఖని బ్రిడ్జి, మంథని, సుల్తానాబాద్ ప్రాంతాలలో ఎక్కువ సంఖ్యలో విగ్రహాలు వచ్చే నేపథ్యంలో ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.గణేష్ నిమజ్జనానికి మంచినీరు , విద్యుత్ , పారిశుధ్యం , మెడికల్, లైటింగ్ వంటి సౌకర్యాలు వుండేలా చూడాలని అన్నారు. గణేష్ నవరాత్రులు ముగించి నిమజ్జనం చేసే సందర్భంలో అగ్ని మాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి నిమజ్జన స్థలం వద్ద అందుబాటులో వుండాలని అన్నారు.వినాయక నిమజ్జనం కొరకు వాహనాలకు ఇబ్బందులు కల్గకుండా రోడ్లపై ఉన్న గుంతలను పుడ్చాలని , వినాయక నిమజ్జనం సమయంలో సీరియల్ నెంబర్ గా రూట్ మ్యాప్ కేటాయించాలని , నిమజ్జన ప్రదేశాలలో గతంలో కంటే అధిక సంఖ్యలో గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని జిల్లా మత్స్య శాఖ అధికారికి అదనపు కలెక్టర్ సూచించారు.వినాయక నిమజ్జన స్థలాల వద్ద భారీ క్రేన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వినాయక నిమజ్జనానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని, ప్రతి నిమజ్జన స్థలం వద్ద అదనపు ట్రాన్స్ ఫారంలు, పవర్ జేనరేటర్లను ముందు జాగ్రత్త కింద అందుబాటులో ఉంచాలని , వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా అవసరమైన చర్యలను తీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.నిమజ్జనం చేసే ప్రదేశాలలో అవసరం మేరకు బారీకేడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య శిభిరాలను, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ తో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా జిల్లా వైద్యాధికారి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవో. హనుమా నాయక్, ఏసీపీలు , రమేష్ , జి. కృష్ణ,జిల్లా అధికారులు, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు పటిష్ట చర్యలు...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
పాఠశాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :





ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఓదెల మండలం కనగర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, వెటర్నరీ హాస్పిటల్, పల్లె దవఖానాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులను పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వం కల్పించిన మౌలిక వసతులను వినియోగించుకుంటూ విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని , ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను కలెక్టర్ సూచించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల్యాబ్ లో అవసరమైన అదనపు ఫ్యాన్ లైట్ సౌకర్యం వెంటనే కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పల్లె దవాఖానాలో గ్రామంలోని వైరల్ జ్వరాలు గురించి అడిగి తెలుసుకున్న కలెక్టర్ గ్రామంలో పారిశుధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.మడక గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, పోషక లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పోషకాలు అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు అనంతరం ఓదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తహసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రాథమిక విద్యా ప్రమాణాలను పరీక్షించిన కలెక్టర్ ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలైనా చదవడం రాయడం, గణితం వంటివి వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఓదెల ఎంపీడీవో తిరుపతి, మండల పంచాయతీ అధికారి, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ జగదీష్, ఏపీఎం, లతా మంగేశ్వరి. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీ దిగ్గజం కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారు అనారోగ్యంతో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణ వార్త తెలియగానే చౌటుప్పల్ మున్సిపాలిటీలో మండలం మరియు మున్సిపాలిటీ కమిటీలు ఆధ్వర్యంలో సర్వీసు రోడ్డు వెంట ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో సీతారామ్ ఏచూరి చిత్రపటానికి పుష్పగుచ్చాలు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జాంగిర్ మాట్లాడుతూ ప్రపంచ మార్క్సిస్టు మేధావి కమ్యూనిస్టు పార్టీ దిగ్గజం కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణించడం తీరని లోటని అన్నారు విద్యార్థి ఉద్యమం నుండి ప్రముఖ ఢిల్లీ యూనివర్సిటీ నుండి అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ని సమస్యలపై నిలదీసిన నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి ఉమ్మడి యూపీఏ 2 కేంద్ర ప్రభుత్వంలో ఉమ్మడి ప్రణాళికలో జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం రూపు దాల్చడంలో కీలకపాత్ర సీతారాం ఏచూరి పోషించారని అన్నారు సమాచార హక్కు చట్టం రూపుదాల్చడంలో సీతారాం ఏచూరి పాత్ర ఉందని అన్నారు గిరిజనులకు అడవులపై అటవీ హక్కుల కోసం 170 చట్టం చేయడంలో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారని అన్నారు పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై ఉత్తమ పార్లమెంట్ఏరియాన్ గా ఎన్నికై రాజకీయ పార్టీలకతీతంగా అందరి మన్నలను పొందిన మహా నాయకుడు సీతారాం ఏచూరి.బ్రాహ్మణీయ కుటుంబంలో పుట్టి కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకే కట్టుబడి అంకితభావంతో పనిచేసిన మహా నాయకుడు సీతారాం ఏచూరి అని కొనియాడారు సీతారాం ఏచూరి చిత్రపటనికిపుష్పగుచ్చాలు సమర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దోనూరి నర్సిరెడ్డి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, గుంటోజు శ్రీనివాస చారి మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ, నాయకులు తడక మోహన్, పల్లె మధుకృష్ణ, గోశిక కరుణాకర్, కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, కొండే శ్రీశైలం, బత్తుల దాసు, ఉష్కాగుల శీను, బోయ యాదయ్య, తొర్పునూరి మల్లేష్ మల్లేష్,%వీణ% ఖయ్యూమ్ సప్పిడి రాఘవరెడ్డి, చింతకింది పాండు, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జంగిలి మహేష్, కాసిం,శ్రీనివాస్ రెడ్డి, రత్నం శ్రీకాంత్,ఎలుక రాజు మహేష్, వీరమల్ల యాదయ్య, తడక చంద్రశేఖర్,వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి...

అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్
మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు.అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ లో పిడిఎస్యు జిల్లా కౌన్సిల్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
విద్యార్థులు సమాజ చోదక శక్తులు




పిడిఎస్యు జిల్లా కౌన్సిల్ లో వక్తలు. పాల్వంచ పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ ని పాల్వంచ పట్టణంలో ని షాదిఖాన ఫక్షన్ హాలు నందు నిర్వహించడం జరిగింది. కౌన్సిల్ కి ముందుగా జిల్లా అధ్యక్షుడు ఎ సాంబ పిడిఎస్యు బిగి పిడికిలి జెండా ను ఎగురవేశారు.కౌన్సిల్ ప్రాంరంభ ఉపన్యాసం సీనియర్ జర్నలిస్ట్ ఎస్,ఎల్ ముత్యం చేశారు. నేటి సమాజంలో విద్యార్థులు సమాజ పట్ల అవగాహన కలిగి ఉండడం ఎంతో ముఖ్యమని పెరిగిపోయిన విష సంస్కృతి నేడు విద్యార్థులను తప్పుడు మార్గంలో ప్రయాణించే విధంగా చేస్తున్నాయని సమాజంలో విలువలు తగ్గి అకృత్యాలు పెరిగిపోతున్నాయి. కొందరు విద్య ను వ్యాపారంగా మార్చుకున్నారు. విద్యా వ్యాపార సరుకుగా మారిన మూలాన విద్యార్థులు ర్యాంకుల వెంట పరుగులు తీస్తూ తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని అందరికీ ఉచిత విద్య ప్రతి ఒక్క విద్యార్థి డిమాండ్ గా ఉండాలి. విద్యార్థులు జాతీయ ఉద్యమ నాయకులను ఆదర్శంగా తీసుకొని ప్రగతిశీల మార్గంలో విద్యార్థులు నడవవలసిన అవసరం ఎంతైనా ఉంది. నేటి బాలలు రేపటి పౌరులు అనే వాస్తవ విషయాన్ని గ్రహిస్తూ అంతరాలు, అసమానతలు లేనటువంటి నూతనత్వం వైపు విద్యార్థులు ప్రయాణించాలి. అందుకు విద్యార్థి దశ నుంచే విద్యార్థులు సరైన భావజాలాన్ని అలవర్చుకోవాలి. విద్యారంగ సమస్యల పట్ల విద్యార్థి సంఘాలు ఎన్నో పోరాటాల చేసాయి. అందుకు ఫలితంగా విద్యారంగంలో కనీస మార్పులైన జరిగాయి. ఈ క్రమంలోనే విద్యార్థి సంఘాలు సమాజాభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు.

## జమతి ఇస్లాం హింద్ మహిళా విభాగం దేశవ్యాప్తంగా మహిళా జాగృతి ఉద్యమం.



ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) సెప్టెంబర్ 12/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నైతికమే నిజమైన స్వేచ్ఛ అనే నినాదంతో జమతి ఇస్లాం హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో 2024 సెప్టెంబర్ 1 నుండి 30 వరకు దేశవ్యాప్తంగా మహిళా జాగృతి ఉద్యమాన్ని నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా రుద్రంపూర్ గవర్నమెంట్ స్కూల్( జడ్పీ పి ఎస్ ఎస్) నందు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ మహిళా ఉద్యమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థినిలు పాల్గొన్నారు. రామవరం ,రుద్రంపూర్ పట్టణ ఉపాధ్యక్షురాలు ఫాతిమా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నైతిక విలువలు పతనం కావడానికి భయ భక్తులు లేకపోవడమే కాక నైతిక విలువలు నేర్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, పిల్లలు చిన్నతనం నుంచి మంచి విలువలతో మెలగాలని సమాజం పట్ల తమ బాధ్యతను గుర్తు చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు నస్రు, పర్వీన్సుల్తాన్, షమీం, పర్వీన్, షైనాజ్ షాహిన్, పీఈటి కవిత కంచర్ల తదితరులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో తాసిల్దార్ కు సన్మానం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 12:



మెదక్ జిల్లా. శివంపేట మండల నూతన తహశీల్దార్ కమలాద్రిని మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజిత్ ఆధ్వర్యంలో శివంపేట ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి తహసిల్దార్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోవింద్ చారి,ఉపాధ్యక్షులు బాసంపల్లి నర్సింలు గౌడ్, కార్యదర్శి రాజిపేట నాగేష్, కొండ సంపత్ చారి,కోశాధికారి షబ్బీర్, సానే ఆనంద్, డి.సంతోష్, కొంతన్ పల్లి సత్యనారాయణ గౌడ్,గణేష్ చారి, ఎండి.ఖదీర్,బాలునాయక్, పద్మాచారి, పబ్బ సందీప్,రాజిపేట శ్రీకాంత్, ప్రవీణ్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ మాస ,అన్న ప్రసన్న మరియు సిమంతం కార్యక్రమం

హాజరైన మంచిర్యాల్ ఐసిడిసి సిడిపిఓ చందన మరియు సూపర్వైజర్ రమ
ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ :



రామకృష్ణాపూర్ లోని కాకతీయ కాలని లో గల అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీల ఆధ్వర్యంలో పోషణ మాస, అన్న ప్రసన్న,మరియు సిమంతం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మంచిర్యాల ఐసిడిఎస్ సిడిపిఓ చందన మరియు సూపర్వైజర్ రమా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ నుండి ప్రసవం అయ్యే వరకు సరైన ఆహారం పాలు మరియు గుడ్లు మరియు పౌశికాహారాలు తీసుకోవాలని బయట ఫుడ్ తినడం ఆరోగ్యానికి మంచిది కాదని వాటికి దూరంగా ఉండాలని ఆరోగ్యం పట్ల మంచి శ్రద్ధ వహిస్తే పుట్టబోయే పిల్లలు కూడా ఆరోగ్యవంతంగా పుడతారని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు విక్టోరియా,సుజాత గర్భిణీ స్త్రీలు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

## బయమ్మపల్లిలో ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలం బయమ్మపల్లె గ్రామంలోని హనుమాన్ ఆలయంలో గల గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలచే సామూహిక కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించినారు అనంతం మహా అన్న ప్రసాద భోజనం కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,, ప్రతి సంవత్సరం ఆలయం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహిస్తూ తొమ్మిది రోజులు వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు గురువారం రోజున మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించి అన్న ప్రసాద భోజనం కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రము లోని ప్రజలు అందరు ఆయురారోగ్యాలతో ఉండాలని రైతులకు అధిక పంటలు పండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణేశుని ఆశీస్సులు అందరికీ ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, యాదవ సంఘం మండల అధ్యక్షులు కావేటి రాజు యాదవ్, మాజీ సర్పంచ్ లు పడాల రాజు, తెలుసూరి కొమురయ్య మరియు అలెటి సంపత్ రెడ్డి,కమిటీ సభ్యులు దయ్యాల మల్లేష్, పడాల నరేష్, దోబిల మల్లయ్య, అయ్యాల వీరేశం, మద్దూరి లింగయ్య,గిరాం సదానందం, మారం నర్సింహా రెడ్డి. మరియు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం బాధాకరం

/మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజా గొంతుకొ న్యూస్/ చౌటుప్పల్



కమ్యూనిస్ట్ సీనియర్ నాయకుడు రాజ్యసభ మాజీ సభ్యుడు, సిపిఎం జనరల్ సెక్రటరీ, పొలిటి బ్యూరో సభ్యుడు సీతారామ్ ఏచూరి మరణం బాధాకరం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.తన జీవితాన్ని అంతా కమ్యూనిస్ట్ సిద్ధాంతాల కోసం దార పోసి, సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా, ఆర్థిక అసమానతల పై పోరాడుతూ.. పేదల పక్షాన దేశస్థాయిలో గళంవిప్పిన మహోన్నత వ్యక్తి ఏచూరి అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి అన్నారు.

## కోటమ్మ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్,మాజీ మంత్రి రఘురాం, రాష్ట్ర కార్యదర్శి రోషపతి

ప్రజా గొంతుక న్యూస్ జగ్గయ్యపేట



జగ్గయ్యపేట నియోజకవర్గం లోని గండ్రాయి గ్రామంలో మాజీ ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ నాయకులు శీతల శ్రీనివాసరావు తల్లి గారైన శీతల కోటమ్మ వృద్ధాప్యంలో మరణించడంతో విషయం తెలుసుకున్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి రఘురాం తెలంగాణ టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి శీతల రోష పతి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో శీతల రామ సంఘం లక్ష్మీనారాయణ కొటారి ప్రసాద్ పెళ్లిరోజు శ్రీను సైదులు పిచ్చయ్య నరసింహారావు లక్ష్మి వీరబాబు చిన్న రోశయ్య మంగ తదితరులు పాల్గొన్నారు

## మహిళా శక్తి కార్యక్రమాల్లో ప్రగతి సాధించాలి

జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్
ప్రజాగొంతుక కామారెడ్డి. ప్రతినిధి సెప్టెంబర్. 12.24.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి మహిళా శక్తి కార్యక్రమాల్లో కామారెడ్డి జిల్లా ముందుండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకాంక్షించారు. గురువారం రోజున జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా లోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు , సెర్ప్ డిపిఎం, ఏపీఎం , సీసీల తో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు తగిన ఉపాధి మార్గాల కోసం ఎంపిక చేసి బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి తదితర ఆర్థిక సంస్థల ద్వారా మహిళలకు రుణ అవకాశం కల్పించి ఆర్థికాభివృద్ధి పెంపొందించుటకు బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మండలాల వారిగా రివ్యూ చేసి ప్రగతి సాధించడంలో వెనకంజలో ఉన్న మండలాలు త్వరలోనే ప్రగతి సాధించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం లను మండల అభివృద్ధి అధికారులు వారి వారి మండలాల్లో సమీక్షించి వంద శాతం ప్రగతి సాధించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. బ్యాంక్ లింకేజి క్రింద తీసుకున్న రుణాలను వంద శాతం రికవరీ చేయాలని సీసీ లను ఆదేశించారు. ప్రగతి సాధించని ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి సురేందర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ బి.రవికాంత్ , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, శ్రీనిది జిల్లా మేనేజర్ కిషోర్, పలు శాఖల అధికారులు, డి.పి.ఏం., ఏపిడి లు, ఏ. పి. ఎం. లు, సి.సి. లు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి లడ్డు దక్కించుకున్న ముస్లిం

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/సెప్టెంబర్ 12:-



చిన్నంబావి మండలంలోని బెక్కెం గ్రామంలో గణపతి ఉత్సవాల్లో భాగంగా లడ్డు వేలం పాట వేయడం జరిగింది. ఈ సందర్భంగా వేలం పాటలో గ్రామస్తులు కులమతాల భేదం లేకుండా అందరూ పాల్గొని లడ్డు వేలం పాట పాడడం జరిగింది. అదేవిధంగా మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన సంఘటన చిన్నంబాయి మండలం బెక్కెం గ్రామంలో చోటు చేసుకుంది.గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణపతిని ప్రతిష్టించి పూజలు అభిషేకాలు నిర్వహించారు. గురువారం గణపతి మండపంలోని లడ్డు వేలం పాటలో కుల మతాలకతీతంగా ముస్లిం సోదరులు తాజోద్దీన్,మహమ్మద్ లు లడ్డు వేలం పాటలో పాల్గొని గత ఐదు రోజులుగా పూజలు అందుకున్న గణపతి లడ్డూను 15 వేల రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు.ఈ సంఘటన కుల,మత సామరస్యతకు ప్రతీకగా నిలవడంతో పలువురి ప్రశంసలు అందుకున్నారు.భగవంతుడు సర్వాంతర్యామి అని అందుకే హిందువైనా,ముస్లిం అయినా అందరూ బంధువులేనని వారు వ్యాఖ్యానించారు.

## భర్త ఇంటి ముందు నిరసన దీక్ష చేపట్టిన భార్య

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 12/09



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఐలి కుమారస్వామి కుమారుడు రాకేష్ తో రేగొండ మండలం రంగయ్యపల్లికి చెందిన బండి పావనితో 2021 లో వివాహం జరిగింది. వివాహ సమయంలో రూ.20 లక్షల నగదు,ఆరు తులాల బంగారం, లక్ష 50 వేల పెట్టుబొతలు, ద్విచక్ర వాహనం అప్పగించినట్లు తెలిపారు వివాహం జరిగిన 6 నెలల పాటు తన కూతురితో కాపురం చేశాడని,ఆరు నెలల తదనంతరం అదనం కట్నం కావాలని వేధింపులకు గురి చేయడంతో పలుమార్లు గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ జరిగినట్లు తెలిపారు. చివరికి రాకేష్ తండ్రి కుమారస్వామి ఇచ్చిన కట్నం తిరిగి ఇస్తానని పెద్దమనుషుల సమక్షంలో తీర్మానం రాసుకోగా, గడువు ముగిసినప్పటికీ డబ్బులు ఇవ్వలేదని మరల పెద్ద మనుషుల సమక్షంలో 15 లక్షలు ఇస్తానని ఒప్పుకున్నట్లు తెలిపారు. ఎన్నిసార్లు అడిగినా వాయిదాలు పెడుతూ కాలయాపన చేస్తుండడంతో తమకు న్యాయం చేయాలని పావని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఉదయం భర్త ఇంటి ముందు నిరసన దీక్ష చేపట్టింది. తన తండ్రి గీతా వృత్తిపై ఆధారపడుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని, తన సోదరి ప్రత్యూష, సోదరుడు పృథ్వీరాజ్ ఇద్దరు అందులని, చిన్న కుమార్తెనైన తన వివాహానికి అప్పులు తెచ్చి పెళ్లి చేయగా అత్తింటి వారు వేధింపులకు చేస్తున్నారని, ఒప్పుకున్న డబ్బులు చెల్లించి తమకు న్యాయం చేయాలని, లేకుంటే కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటామని పావని తెలిపింది.

## ఉత్తమ టీచర్లకు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ సెప్టెంబర్ 12



మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలోని దేశాయిపల్లి ఎక్స్ రోడ్ లో గల శ్రీ అక్షర గ్రామర్ స్కూల్ టీచర్లు అయినా నాగమనీష, కృష్ణమ్మ మరియు ప్రవాళిక, వీరిని తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేన్ ఉత్తమ ఉపధ్యాయులుగా సన్మానించడం జరిగింది. నాగమనిషా, కృష్ణమ్మలను ఉత్తమ మదర్ టీచర్లుగా, ప్రవాళికను ఉత్తమ ఇంగ్లీష్ టీచర్ గా గురువారం పాలమూర్ పట్టణంలో ట్రస్మా అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా టీచర్లను పాఠశాల కరస్పాండెంట్ ప్రహ్లాద్ రెడ్డి, ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డి మరియు ఇతర ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

## ఈ నెల 17.న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం.

ఏర్పాట్లు చేయాలనీ కలెక్టర్ ఆశీష్. అధికారులకు ఆదేశాలు



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవము ఈ నెల 17 న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున జిల్లా కార్యాలయాల భవన సముదాయం సమావేశ మందిరంలో ఎస్పీ సిందూ శర్మ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు ఈ నెల 17 న తెలంగాణా ప్రజా పాలన కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో నిర్వహించడం జరుగుతుందని, అట్టి కార్యక్రమ నిర్వహణకు శాఖల వారీగా కెటాయించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, డిఎస్పీ నరసింహ రెడ్డి, సి.పై. ఒ.రాజారాం, మున్సిపల్ కమిషనర్ సుజాత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల పరిధిలో కొరటికల్ గ్రామ మదిరే రేకులకుంట లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త తండ రామదాసు మృతి చెందినారు. వారికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి. నర్సిరెడ్డి ,తండా. శ్రీశైలం మంగమ్మ, కట్టెకోల. హనుమంతు గౌడ్, కట్టెకోల. అబ్బ సాయిలుగౌడ్, కందటి. అనంతరెడ్డి, వనమాల. కృష్ణ, గొడిశాల. నారాయణ, బొడిగ. వెంకటయ్య, శ్రీరాముల. ఋషి, మధు గాని. బిక్షం, తండా. వెంకన్న, కోల. వెంకటయ్య, దశరథ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల జోలికొస్తే ఊరుకోము ఖబర్దార్..

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి లో దేశిని కోటి ఇంటి వద్ద ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి (నాలిక )చిత్రపటానికి ఫినాయిలతో కడగడం జరిగింది. మహిళల జోలికొస్తే మహిళలను కించపరిచే విధంగా వాక్యాలు చేసిన ఖబర్దార్ కౌశిక్ రెడ్డి అని హెచ్చరించిన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ప్రెస్లో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు వారికి గాజులు చీర చూయిస్తూ ఇవి కట్టుకొని మీ వాడలలో తిరగండి. అని మాట్లాడడం జరిగింది. మహిళల పట్ల ఇలా కించపరుస్తూ మాట్లాడినందుకు అది నోరా మురికి కాల్వన అని కౌశిక్ రెడ్డి నాలిక తో కూడిన చిత్రపటాన్ని పెనాయిలతో కడగడం జరిగింది. కౌశిక్ రెడ్డి ఎప్పుడు సంచలనం ఉండాలని గతంలో తెలంగాణ గవర్నర్ తమిళసై పై బూతు వాక్యాలు మాట్లాడేయండి అప్పుడు కేంద్ర మహిళా కమిషనర్ తనకు నోటీసు ఇచ్చిందు వెంటనే ఢిల్లీకి వెళ్లి నాది తప్పైందని రాతపూర్వకంగా రాసిచ్చి నన్ను క్షమించండి అని చెప్పడం జరిగింది. మొన్న అసెంబ్లీ సాక్షిగా పంచాయతీ శాఖ మంత్రి సీతక్కను కించపరిచే విధంగా మాట్లాడిండు అప్పుడు సీతక్క తగిన సమాధానం చెప్పి బుద్ధి చెప్పింది. ఇప్పుడు పార్టీలో చేరిన ఎమ్మెల్యేలకు గాజులు చీరే పంపించి కట్టుకోండి తిరగండి అని మాట్లాడుతున్నాడు అంటే గాజులు చీరలు కట్టుకున్న మహిళలంటే అంత చులకన బలహీనమైన చేతగాని వారు అన్ని నీ అర్థం మహిళా అంటే ఏంటో నిన్ను కన్న తల్లిని అడుగు నిన్ను కట్టుకున్న నీ భార్యని అడుగు. నీకు ఓట్లేయరనే కదా నీ భార్యను నీ బిడ్డను వెంటపెట్టుకొని ఓట్లు అడిగావు చస్తాను. శవయాత్రకి రండి నేను ఓడిపోతే అని నేను గెలిస్తే విజయోత్సవరాలికి రండి అని మహిళలను సింపతితో ఓట్లు దండుకున్నది నువ్వే కదా మహిళల జోలికొస్తే చెప్పులతో చీపులతో ఇప్పటికే మహిళా సంఘాలు మహిళా నాయకురాలు తిరుగుతున్నారు నీకోసం జాగ్రత్తగా మాట్లాడు వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పకపోతే నిన్ను ఈ ప్రాంతం లో తిరుగనివ్వమని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొనగంటి మల్లన్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల తిరుపతిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ సత్యనారాయణ రెడ్డి. జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారేపల్లి బిక్షపతి, మేడిపల్లి రవీందర్ ,ఎలగందుల స్వరూప శ్రీహరి, పిట్టల శ్వేత రమేష్, శ్రీపతి నరేష్, పొనగంటి సారంగం, పొన్నగంటి రామ్మూర్తి ,గుల్లి పుల్లమ్మ మొగిలి , దేశిని రాధా సదానందం, కుదాడి రాజయ్య , దిడ్డి రాము , రవికంటి రాజు, కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి ,మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి , శ్రీనివాస్, అజయ్ రాజు, ఉడుత వెంకటేష్, ఖలీల్, సునీల్, దేవరాజ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ ఎండి సజ్జు పాల్గొన్నారు.

# విద్యానగర్ లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

పలు చోట్ల వినాయక విగ్రహాలు నెలకొల్పిన వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: విద్యానగర్ లో నెలకొల్పిన వినాయక విగ్రహాల వద్ద నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. విద్యానగర్ లో నవత ట్రాన్స్‌పోర్ట్ పక్క సందులో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద గురువారం నాడు నిర్వహించిన కుంకుమ పూజలో ముఖ్య అతిధిగా వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తన్నీరు శ్రీలతడాక్టర్ తన్నీరు రామ్ ప్రసాద్‌బేబి తన్నీరు షర్మిల పద్మిణి కూచిపుడి నృత్యకారిణి, డాక్టర్ శ్రీలత, నరేష్ రెడ్డి, పిశిక వీరయ్య, ముప్పారపు విద్యాసాగర్, కస్తూరి రమేష్, ముప్పారపు బాబూరావు, దాసరి రమేష్, బీరెల్లి శేషిరెడ్డి, అర్రూరి నరేష్, పిల్లుట్ల రవి, నారగాని శ్రీనివాస్, సామా నవీన్ రెడ్డి, బొబ్బ కుశలవ రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:







తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మరియు పలువురు ప్రజా ప్రతినిధులు పెద్దపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి శనివారం రోజున వస్తున్న సందర్భంగా స్థల ఏర్పాట్లను అధికారులతో మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..ఈ సందర్భంగా మాట్లాడుతూ,,ఈనెల 14 శనివారం రోజున జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో 132/33 కె.వి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన మరియు పెద్దపల్లి పట్టణంలో వ్యవసాయ మార్కెట్లో విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన అలాగే పెద్దపల్లి ఎస్టి కాలనీలో భూమి పూజ అనంతరం పెద్దపల్లి మండలం రాఘవపూర్, రంగాపూర్ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయం ఆవరణలో పలు అభివృద్ధి పనులకు మరియు అమృత్ 2.0 కింద త్రాగు నీటి పథకం మరియు టి యు ఎఫ్ ఐ డి సి,కింద పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు పలువురు మంత్రులు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని అన్నారు..అనంతరం పెద్దపల్లి జెండా చౌరస్తా దగ్గర జరిగే పబ్లిక్ మీటింగ్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అలాగే ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.రానున్న రోజుల్లో జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లి బైపాస్ రోడ్డు, బస్సు డిపో ఏర్పాటు చేస్తామన్నారు.మంత్రుల పర్యటన సందర్భంగా పెద్దపల్లి పట్టణంతో పాటు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొని మంత్రుల పర్యటనను విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి, విద్యుత్ అధికారులు, పోలీస్ అధికారులు, పలు శాఖల అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన దాసరి ఉష

పాము కాటుకు గురైన విద్యార్థిని పరామర్శ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :






సుల్తానాబాద్ మండలం శాస్త్రి నగర్ లో గల గురుకుల పాఠశాలను పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష సందర్శించారు. అనంతరం ఉష మాట్లాడుతూ,,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు భద్రత కరువైందని అన్నారు.విద్యార్థులకు సరైన సదుపాయాలు లేవని విద్యార్థులందరూ తమ సమస్యలను ఉష తో చెప్పడం జరిగిందని భావితర భవిష్యత్తులను తీర్చిదిద్దడానికి ఎన్నుకున్న నాయకులే నేడు వారి ప్రాణాలకు భరోసానివ్వలేకపోతున్నారు అని ప్రభుత్వంపైనే మండిపడ్డారు.విద్యార్థులు ఆవేదనవర్షం వచ్చినప్పుడు క్లాస్ రూమ్ లోకి వచ్చే వరద నీరును సైతం విద్యార్థులే శుభ్రం చేసుకోవడం జరిగిందని తెలిపారు. గురుకులం చుట్టూ పొలాలు ఉండడం వల్ల ప్రమాదకర కీటకాలు పాములు తేలు, జెర్రీలు తదితర విషపురుగులు పాఠశాలకు రావడం జరుగుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసినట్టు దాసరి ఉష పేర్కొన్నారు.గురుకులంలో ఉండే బాత్రూంలో శానిటైజర్ లేకపోవడం వల్ల విద్యార్థులు మూత్ర విసర్జనకు బయటికి వెళ్లడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు.కనీసం విద్యార్థులు తినే అన్నంలో కూడా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పురుగులు మరియు రాళ్ళు వచ్చిన ఆహార పదార్థాలు విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటివరకు ప్రజల సమస్యలను కాదు విద్యార్థి విషయాలను కూడా తీర్చలేని స్థితిలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని కోరారువిద్యార్థులకు సరైన సదుపాయాలు కలిపిస్తూ వారి ఆరోగ్యానికి హానికరం కలగాకుండా చూసుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.నీ కార్యక్రమంలో చిన్నకల్వల ఎంపీటీసీ గుర్రం సంపత్, తెలంగాణ జాగృతి నాయకులు బొల్లం భూమేష్, భూమేష్, తోట వెంకటేష్ పటేల్, గుర్రం వంశీ, శ్రావణ్ తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం సిపిఎం ఉద్యమానికి తీరని లోటు

జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: గత నెల 19 నుండి చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించిన భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం సిపిఐఎం భారత ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేయడం జరిగింది. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి ఆకస్మిక మరణం సిపిఎం పార్టీ ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటుఅని భారత ప్రజానీకానికి శ్రామిక వర్గానికి కామ్రేడ్ సీతారాం ఏచూరి అందించిన సేవలు చిరస్మరణీయమని విద్యార్థి దశ నుండి ఈరోజు వరకు విరామం ఎరగక విప్లవ సాధన కోసం అనేక ఉద్యమాల రూపకల్పన చేస్తూ ప్రత్యక్ష పోరాటాల్లో భాగస్వాములై సమ సమాజ స్థాపన కోసం సాగిన ఏచూరి ప్రస్థానం చిరస్మరణీయమని అన్నారు.ఇతని ఆశయ సాధన కోసం సిపిఎం కార్యకర్తలు అందరూ అలుపెరుగని పోరాటాలు ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నిమ్మాది వెంకటేశ్వర్లు, కో లిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవింద్, దండ వెంకటరెడ్డి, కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, కొప్పుల రజిత, జిల్లపల్లి నరసింహారావు, మద్దెల జ్యోతి, మేకన బోయిన శేఖర్, సైదమ్మ, చిన్నపంగా నరసయ్య, నాయకులుములకలపల్లి రాములు, వల్లపు దాసు సాయికుమార్, చెరుకు సత్యం, ఎం రాంబాబు, కోడి ఎల్లయ్య, షేక్ జహంగీర్, దండ శ్రీనివాస్ రెడ్డి, బొమ్మిడి లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# హలో క్రాప్స్ ఫ్రాంచైజీ ప్రారంభోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/సెప్టెంబర్ 12:-



చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో ఈరోజు నిర్వహించిన హలో క్రాప్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి ఫ్రాంచైజీ గూడెం గ్రామంలో అగ్రో ఓయాసిస్ ప్రారంభోత్సవానికి హాజరైన హెల్లో్‌క్రాప్స్ కంపనీ బిజినెస్ హెడ్ సత్యపల్ రెడ్డి,కోరమాండల్ జి ఎమ్ రమేష్ బాబు,మేనేజర్ సురేంద్ర,బాబు,ఫ్రాంచైజీ ఓనర్ ఎమ్ గణేష్,బి కుమార్ పాల్గొన్నారు.సత్య పల్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన అని కంపెనీ పురుగు మందులు,ఎరువులు,విత్తనాలు,స్ప్రయర్స్, ఏచ్ డి పి ఈ టర్పలిన్,అగ్రీ ఎక్విప్మెంట్ హలో క్రాప్స్ ఫ్రాంచైజీ లో అందుబాటులో ఉంటాయని చెప్పారు.మల్టీ బ్రాండ్ ప్రొడక్ట్స్ రైతులకు లభిస్తాయి.గణేష్ ఆహ్వానం మేరకు హెల్లో్‌క్రప్స్ కంపనీ వారు ఫార్మర్ డే నిర్వహించారు.సత్యాపల్ గారు రైతులకు పురుగు మందులు వాడకం లో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు.రైతులు పిచికారి చేసినపుడు సేఫ్టీ మెషర్స్ పాటించాలి అని తెలియజేశారు.రమేష్ బాబు రైతులకు వారి కోరమండల్ ఉత్పత్తి పరిచయం చేశారు.తెగుళ్ళ పై రైతులకు సూచనలు మరియు సలహాలు ఇచ్చారు.గ్రామీణ ప్రాంతాలలో అన్ని రకాల ప్రొడక్ట్స్ అందుబాటులోకి తీసుకురావడం వల్ల రైతులకు కొనుగోలు ఖర్చు తగ్గడం తో పాటు సమయం ఆదా చెయ్యడమే మా హలో క్రాప్స్ అక్ష్యం అని తెలిపారు

# సన్న బియ్యం పాలిటెక్నిక్ వసతి గృహానికి అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 12:



మెదక్ జిల్లా. శివంపేట మండలం గోమారం గ్రామంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలుర వసతి గృహంలో బియ్యం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఐదు క్వింటాళ్ల సన్న బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, కుంట లక్ష్మణ్, గడ్డం ముత్యంరెడ్డి, యూత్ నాయకులు రాకేష్ రెడ్డి, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం



ప్రజా గొంతుక సెప్టెంబర్ 12 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండల కేంద్రంలో పంచాయితీ ఆఫీసులో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎసిడిపిఓ సీత రాములు ములకలపల్లి పంచాయితీ లో ఉన్న గర్భవతులకు సీమంతాలు మరియు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం,అన్న ప్రసన్న మరియు పుట్టిన రోజు వేడుకలను నిర్వహించడం జరిగింది.పోషక ఆహారం గురించి తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సామ్రాజ్యం,ఎఎన్ఎం విజయలక్ష్మి,అంగన్వాడీ టీచర్ ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా విధానంలో భాషకు పునాదులు వేసే భాషా పండితులే కీలకము ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

పాలెం లో తెలుగు భాష ఓరియంటల్ కాలేజీ ని మళ్లీ తీసుకు వస్తా

భాషా పండితులు తలెత్తుకునేలా చేసిన సంఘం రూప్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :- భాష ఒక ప్రాంత అస్తిత్వానికి, చరిత్రకు, నాగరికతకు పునాదులువేసి, ఆ ప్రాంతాన్ని జాతిని తలెత్తుకునేలా చేస్తే భాషా పండితులు విద్యా వ్యవస్థలో అత్యంత కీలకమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు.గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్ హాల్లో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధునిక విద్యా విధానంలో భాషల పాత్ర అనే అంశంపై జిల్లాస్థాయి విద్యా సదస్సుకు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే ఎన్నో ఏళ్లుగా ప్రమోషన్లు లేకుండా ఇబ్బందులు పడుతున్న భాషా పండితుల సమస్యలను ప్రభుత్వం ఇటీవల పరిష్కరించి వారి కలలను సాకారం చేసిందని తెలిపారు. భాషా పండితులకు పదోన్నతులు రావడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా పండితుల మనోభావాలు గౌరవించబడడమే కాక విద్యార్థులకు సరైననాణ్యమైన విద్యను అందించే అవకాశం కలిగిందని, ఉన్నత తరగతుల విద్యార్థులు భాషలలో మంచి ప్రావీణ్యం సంపాదించి భవిష్యత్ సాహితీవారసులుగా ఎదిగే గొప్ప బోధనను అందించే అవకాశాన్ని ప్రభుత్వం వారికి అవకాశం కల్పించినట్లు అయిందని అయన తెలిపారు.విద్యార్థి దశలో భాషాబోధన అందుకే కీలక పాత్ర వహిస్తుందని, అలాంటి భాషా బోధకులు గత నాలుగు దశాబ్దాలుగా అనుభవిస్తున్న వెతలను దూరం చేసి, వారిలోనున్న ఆత్మన్యూనతా భావాన్ని తొలగించిన కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. పాలెంలో గతంలో కొనసాగిన ఓరియంటల్ కళాశాలను మళ్లీ కొనసాగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఇంత విజయవంతంగా నిర్వహించిన జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ ను ఎమ్మెల్యే అభినందించారు.రూప్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ గత నలభై ఏళ్లుగా ప్రమోషన్లకు దూరంగా ఉంటూ తీవ్ర మనోవేలకు గురైన భాషా పండితులకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో 8100 మంది భాషా పండితులు పదోన్నతులు పొందారని, పదోన్నతులకు ఎన్నో రకాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాషా పండితులకు ప్రదోన్నతులు కల్పించడం ఆనందంగా ఉందని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ అధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలకు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఎంతో కృషి చేస్తుందని, భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో ప్రత్యేకంగా మాట్లాడి నేడు జిల్లా స్థాయిలో విద్యా సదస్సుకు ఉపాధ్యాయులకు ఓడి సౌకర్యం కల్పించిన, ఎమ్మెల్యేకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన భాషా పండితులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రూప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను గుర్తించి పదోన్నతులు కల్పించడం తో భాషా పండితులు మరింత ప్రావీణ్యతతో పనిచేస్తారని తెలిపారు. భాషా పండితులు ఉపాధ్యాయులకు సన్మానాలు తో సత్కరించారు.డిఇఓ గోవిందరాజులు మాట్లాడుతూ భాష అభివృద్ధిపై విద్యార్థుల అభ్యున్నతికి భాషా పండితుల కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు భాష పై ప్రావీణ్యం పొందుతే అన్ని భాషల్లో ప్రావీణ్యం పొందుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు, పల్లెల రామ్మోహన్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నాయకులు పండితులు వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క, ఎంపీ బలరాం నాయక్. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 12: రాష్ట్రంలోని కోటి మహిళలను కోటీశ్వరులుగా మార్చడానికి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో పాటు మహిళలు 17 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి ప్రభుత్వం రుణాలను మంజూరు చేస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ లతో కలిసి ములుగు మండలం, మల్లంపల్లి గ్రామంలోని, ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఎస్ హెచ్ జి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ మహాలక్ష్మి మిల్క్ పార్లర్ , కోమలి డిజిటల్ స్టూడియో బుక్ స్టాల్ జిరాక్స్ ఇంటర్నెట్ సెట్ సెంటర్, సునిత ఎంబ్రాయిడరీ వర్క్స్, సారీ సెంటర్ , శ్రీ వెంకటేశ్వర కిరాణం జనరల్ స్టోర్ లను ప్రారంభించడంతో పాటు రాంసింగ్ తండా లో ఒక కోటి 10 లక్షల, శివ తండా లో ఒక కోటి 20 లక్షలతొ నిర్మించిన బిటి రోడ్లు, జాకారం గ్రామంలో 28.25 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన డైరీ ఫామ్ సుప్రారంభించారు. అనంతరం జాకరం గ్రామంలో 28.25 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన పాల శీతలీకరణ కేంద్రం భవనాన్ని , ములుగు కేంద్రంలో 6 కొట్ల అంచనతో ములుగు-బుద్దారం రహదారిలో కి.మీ. 0/0 నుండి 1/0 (ములుగు పట్టణములో) వరకు 4 వరుసల రహదారి నిర్మాణ పనులను ములుగు మండలం పులిగుండం గ్రామం లో పులిగుండం నుండి చింతకుంట వరకు 70 లక్షలతో నిర్మించిన బిటి రోడ్డును జంగాలపల్లి - అంకన్న గూడెం రహదారి వెడల్పు చేయుట పనులనుప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి క్యాంట్లను మహిళా సంఘాల వారు ఏర్పాటు చేయడం కోసం రుణాలు మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో 20 ఎకరాల స్థలంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి మహిళలు ఒక అప్పగించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను తీసుకుంటున్న మహిళలు సకాలంలో అప్పు చెల్లించాలని,తిరిగి పెద్ద మొత్తంలో అప్పు కోరిన మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. పలు రకాల వ్యాపారాలు చేసుకోవడానికి మహిళలకు డి ఆర్ డి ఏ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సూచనలు సలహాలు ఇవ్వాలని, మహిళలు బాగుంటేనే గ్రామాలు సమాజం బాగుంటుందని అభిప్రాయపడ్డారు. రాజకీయాలకు అతీతంగా ములుగు జిల్లాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అన్ని పార్టీల నాయకులు ముందుకు రావాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముందుకు సాగుతున్నారని అన్నారు. ములుగు జిల్లాలో చాలా వేగంగా అభివృద్ధి చెందుతుందని సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ , మెడికల్ కాలేజీ కూడా తరగతులు ప్రారంభమ వుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్క మహిళ వచ్చిన అవకాశాన్ని ఉపయోగించు కోవాలని మన ప్రాంతంలో ఎలాంటి బిజినెస్ పెడితే అందరికీ ఉపయోగపడు తుందో అలాంటి వాటిని ఎంచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మల్లంపల్లి ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని రేపు రాబోయే కాలంలో యూనివర్సిటీ కూడా వస్తుందిని , డాక్టర్లు మెడికల్ స్టూడెంట్స్ అందరు కూడా 10 కిలోమీటర్ల పరిధిలోనే ఉండడం జరుగుతుంది కాబట్టి వారికి కావలసిన అవసరాలు మన ప్రాంతంలోనే సౌకర్య వంతంగా లభ్యమవుతాయని పేర్కొన్నారు. జరగబోయే అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మహిళలు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.రాష్ట్రంలో పేదరిక నిర్మూలననే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని, ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. ములుగు జిల్లాలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని ఉద్దేశంతో కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరుగుతుందని, రానున్న రోజులలో ములుగు జిల్లా కేంద్రంలో మంగపేట మండల కేంద్రంలో నూతన బస్టాండ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తామని స్పష్టం చేశారు. నూతనంగా చేపట్టిన పనులను నాణ్యత పూర్తి చేయాలని, నాసిరకంగా పనులు చేస్తే సంబంధిత కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఇప్పటికే గిరిజన యూనివర్సిటీ తరగతుల ప్రారంభం, మెడికల్ కళాశాల తరగతుల ప్రారంభం జరిగిందని, రానున్న రోజుల్లో నర్సింగ్ కళాశాల సైతం ఏర్పాటు కాబోతుందని అన్నారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్పను 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని, రామప్ప సరస్సు మధ్యలో ఐలాండ్ ఏర్పాటు చేసి పర్యాటకులు ఆకట్టుకునే విధంగా పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ అండ్ బి, పంచాయితి రాజ్ ఈఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడి శోభాయాత్ర



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లో కొలువైన విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ పాత చర్ల గణనాథుడు పంచమి రాత్రులు ముగించుకొని ఎంతో ఘనంగా పూజలందుకున్న గణేషుడు అంగరంగ వైభవంగా నిమజ్జానికి చర్ల మండలం దద్దరిల్లేలా ఎంతోఉత్సాహంగా ఉల్లాసంగా తాళ మేళాలతో గణనాథుడు కదిలి శోభాయాత్ర ముగించుకొని తాళి పేరు నది లో గణనాథున్ని నిమజ్జనం చేశారు.కార్యక్రమంలో దొంతు రాజేష్. ముదిగొండ సతీష్.బన్నీ.గిరి. తదితర భక్తులు పాల్గొన్నారు.

# వీధి రౌడీల వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 12:

మెదక్ జిల్లా. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు వీధి రౌడీలా వ్యవహరిస్తున్నారని శివంపేట మండల మాజీ ఎంపీపీ టీఆర్ఎస్ నాయకులు కల్లూరు హరికృష్ణ విమర్శించారు. శివంపేట మండల కేంద్రంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం హైదరాబాద్ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వివరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాల్వలో జారి పడి బాలుడు మృతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకిర్// నాగార్జున సాగర్ నియోజక వర్గం//



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం వేంపాడు గ్రామానికి చెందిన జి. ప్రభాస్ వేంపాడు స్టేజీ దగ్గర బహిర్భూమికి వెళ్లి, పెద్ద కాల్వలో జారిపడి గల్లంతైన బాలుడు మృతి ,బాలుడు హాలియా లోని కృష్ణవేణి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు

# రోడ్డు ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 12 :



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని అందరి ఆటొలకి సీరియల్ నెంబర్లు వేయడం జరిగింది. అలాగే ఆటొ డ్రైవరు మరియు ఆటొ యొక్క వివరాలు శివంపేట్ పోలీసు స్టేషన్ లో నమోదు చేయడం జరిగింది. అలాగే అందరి ఆటొ డ్రైవర్ రోడు ప్రమాదాల గురించి, ఇన్సూరెన్స్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ ప్రముక్యత గురించి శివంపేట్ యస్ ఐ పి గారు మండలం లోని ఆటొ డ్రైవరు లకి తెలియజేయడం అయినది. సైబర్ నెరలపై మరియు డ్రగ్స్ పై అవగాహన కల్పించడం జరిగింది.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన దాసరి ఉష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామం లో మాజీ సర్పంచ్ మద్దుల నారాయణ గౌడ్ అనారోగ్యం తో మరణించారు వారి పార్ధివా దేహానికి పూల మాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పెద్దపల్లి నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకురాలు దాసరి ఉష ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మాజీ ఎంపీటీసీ సలెంద్ర రాములు యాదవ్, గ్రామ అధ్యక్షుడు పెగడ శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ జాగృతి మాజీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు బొల్లెం భూమేష్.మాజీ మండల అధ్యక్షులు సలేంద్ర కొమురయ్య, నాయకులు నార్ల గోపాల్ యాదవ్ , బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ ముందు డీజే యజమానులను ముందస్తు బైండోవర్ ఎస్ఐ నరేష్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిషేధిత డిజె సౌండ్ సిస్టంలను వాడకూడదని ముందస్తుగా డీజే యజమానులను పిలిచి బైండోవర్ చేసినట్లు ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. గురువారం రోజున పోలీస్ స్టేషన్ పరిధిలోనీ డీజే నడుపుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిని తాహసిల్దార్ ఎదుట హాజరు పరిచి బైండోవర్ చేసినట్టు తెలిపారు. గణేష్ నవరాత్రి చివరి రోజు శోభాయాత్ర సందర్భంగా నిషేధిత డిజె సౌండ్ సిస్టంతో ఊరేగింపు చేయరాదని అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ నృత్యాలతో భజన ఆటపాటలతో శోభాయాత్రకు బయలుదేరాలని కోరారు ఎక్కడైనా డీజె సౌండ్ బాక్స్ లతో శోభయాత్ర సందర్భంగా నృత్యాలు చేసినట్టు కనబడితే వెంటనే డీజేను అదుపులోకి తీసుకొని అట్టి యజమానిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగిసేంత వరకు ప్రతి ఒక్క గణేష్ మండపా నిర్వాహకులు పోలీసు శాఖ సూచనలు పాటించాలని లేని యెడల శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

## సకల దేవతల గణాలకు గణపతి విఘ్నేశ్వరుడు

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలీ,
మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పట్టణం లోని స్థానిక ఏడో వార్డు కౌన్సిలర్ కుంభం రేణుక రాజేందర్ ఆధ్వర్యంలో తులషమ్మ హెూటల్ ప్రాంతం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ఈ సందర్భంగా వారు మాట్లాడుచూ పట్టణ ప్రజలంతా భక్తి శ్రద్ద లతో గణపతి నవరాత్రులు జరుపుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమం లో ఏడో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా పిడుగుపడి, వరదలో మృతి చెందిన కుటుంబాలకు 5 లక్షల చొప్పున ఇద్దరికీ చెక్కులను పంపిణీ చేసిన :: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ప్రజా గొంతుక న్యూస్, ములుగు స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 12: భారీ వర్షాల వర్షాల కారణంగా తాడ్వాయి మండలం,

నార్లాపూర్ గ్రామంలో పిడుగుపాటు వలన ప్రమాదవశాత్తు మరణించిన పుట్ట మహేష్, భార్య పుట్ట స్వరూప కు 5 లక్షల రూపాయల చెక్కును,కాల్వపల్లి గ్రామం లో, వరదలో చిక్కుకొని ప్రమాదవశాత్తు మరణించిన జెర్రీ పొతుల మల్లికార్జున్ భార్య భారతి కి 5 లక్షల రూపాయల చెక్కును, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరామ్ నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో కలిసి అందించారు.ఈ కార్యక్రమంలో తహశీలదార్ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల మోటార్ వైరు ను దొంగలించిన దుండగులు



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:

ఓదెల మండలం కనగర్తి గ్రామంలోనీ వానేరు వాగు ప్రాంతంలో గల రైతుల పంట పొలాల మోటార్ వైర్లను గుర్తుతెలియని దుండగులు దొంగలించారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్ కు వైర్లు లేకపోవడంతో రైతుల పంట పొలాలకు సాగునీరుకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఆరుగురు రైతుల మోటార్ లకు సంబంధించిన వైర్ దొంగలించారని, ఆ మోటార్ వైర్ ల విలువ దాదాపు 20 వేల వరకు ఉంటుందన్నారు.రైతుల మోటార్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించిన సమాచారం పొత్కపల్లి ఎస్సైకి తెలుపగా గురువారం పోలీసులు వచ్చి మోటార్ వైర్ దొంగలించబడిన ప్రదేశాన్ని పరిశీలించి రైతులు జాగ్రత్తగా ఉండాలని అలాగే దొంగలించిన వ్యక్తికి పట్టుకొని తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసుల వెంట రైతులు ఆరెల్లి మొండయ్య, ఎండి ఉస్మాన్, భాషు మియ, రఫీ, రైతులు ఉన్నారు.

## మార్కండేయ కాలనీలో అన్నప్రసాదాల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో మార్కండేయ కాలనీలో మార్కండేయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతికి పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మార్కండేయ ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం మాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. గణపతి ఆశీస్సులతో గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.బొడిగె మల్లేశం ఆదిమూలం చంద్రయ్య రావిరాల అంజయ్య సోమ సంగమేష్ పొట్టబత్తినిజగదీష్ రావిరాల లింగస్వామి కొంగరి సత్యం పులిపాక మాధవరావు సోమ నారాయణ గడ్డం గణేష్ ఆదిమల శివ పున్న యాదగిరి బాల వెంకటేశం చెరుపల్లి చంద్రమౌళి ఆదిమూలంసాయి దాకోజివెంకటేష్ బొడిగ సాయి రావిరాల సంపత్ బొడుగ నిఖిల్ మాచర్ల రవి

## బేడ బుడగ జంగాలకు ఎస్సీ కుల సర్టిఫికెట్ మంజూరు చేయాలి ..

### ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సిరిపాటి వేణు,,





ప్రజా గొంతుక డెస్క్

ఎస్సీ వర్గీకరణ చేస్తూ బి కేటగిరిలో ఉన్న బేడ బుడగ జంగాలకు గతంలో ఇచ్చిన మాదిరిగా ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సిరిపాటి వేణు విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు గురువారం కరీంనగర్ ఆర్డిఓ, రామడుగు తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. గత 40 సంవత్సరాలుగా బేడ బుడగ జంగాలు రామడుగు మండలంలో జీవిస్తున్నామని, అప్పట్లో ఎస్సీ వర్గీకరణ చేస్తూ వివిధ కేటగిరి ల కింద అప్పట్లో పొందుపరిచిన ఉప కులాల జాబితా (బి) కేటగిరి ఏడు శాతం కేటాయిస్తూ పొందుపరిచిన కులాలు అరుంధతియ, బైండ్ల, బేడ బుడగ జంగాల, చంబర్ దాదాపు 18 కులాలు (బి) కేటగిరిలో ఉన్నాయని తెలిపారు. తెలంగాణలో ఎక్కడ లేని సమస్య కేవలం రామడుగు మండలంలో ఉందని, వ్యక్తిగత కక్షలతో ఓ సామాజిక వర్గానికి చెందిన కొందరు తాహసిల్దార్ ఆఫీస్ వచ్చే ఎస్సి సర్టిఫికెట్ బేడ బుడగ జంగాలకు వివరాదని అప్పటి తాహసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చారని తెలిపారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, బేడ బుడగ జంగాలు ఎస్సీ వర్గానికి చెందిన వారేనని, మాల మాదిగల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యలో జనాభా కలిగి ఉన్నారని ఎస్సీ వర్గానికి చెందిన బేడ బుడగ జంగాలకు ఒక ఎమ్మెల్యే సీటు కేటాయించాలని విలేకరుల సమావేశం ద్వారా, వివిధ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. రామడుగు మండలంలో ఉన్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన కొందరు అప్పటి తహసిల్దారు కు ఎస్సి కుల సర్టిఫికెట్ బేడ బుడగ జంగాలకు ఇవ్వరాదని వినతి పత్రం ఇచ్చినంత మాత్రాన ప్రస్తుత తాహసిల్దార్ ఎందుకు రిజెక్ట్ చేస్తున్నారని ప్రశ్నించారు. చట్ట ప్రకారం ఎస్సీ కేటగిరీలో (బి) కేటగిరిలో ఉన్న బేడ బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప కులాల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు తూర్పాటీ లింగయ్య, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఔషధం రవీందర్, బేడ బుడగ జంగాల రాష్ట్ర నాయకులు డొక్క రాజేష్ ముస్తాబాద్ , బాల్ రాజు, కడమంచి కనకమల్లు, నూనె నరసయ్య, నూనె మల్లయ్య, టేకు వెంకటేశం, కడమంచి కనకయ్య, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17న "ప్రజాపాలన దినోత్సవం" పట్ల హర్ష వ్యక్తం చేస్తూ...

### స్వీట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి

భారతదేశంలో తెలంగాణని విలీనం చేసిన సెప్టెంబర్ 17న ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా జరుపుతామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు హర్ష వ్యక్తం రాష్ట్రం రావడం గల కారణమైన తెలంగాణ ఉద్యమకారుడు గుండేటి ఐలయ్య యాదవ్ కు స్వీట్ తినిపించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

తెలంగాణ ఉద్యమకారుల కష్టం వల్లనే రాష్ట్రం ఏర్పడిందని ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించి వారి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకాష్ రావు , ప్రేమ సాగర్ రెడ్డి , సుమన్ రెడ్డి , అన్నయ్య గౌడ్ , జైపల్ రెడ్డి , సంపత్ తదితరులు పాల్గొన్నారు.